నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

'నిజమైన లబ్ధిదారులకు మొండి చేయి'

నవతెలంగాణ-వేములపల్లి

నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందించడంలో పాలకులు మొండి చేయి చూపిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూ రి శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందివ్వడంలో ప్రభుత్వ యంత్రాంగం అధికార పార్టీ కనుసనల్లో వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికార పార్టీ వారు చెప్పిన వారికి అనుకూలంగా మారి కనీస ధర్మం పాటించకపోవడం వల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో అధికార పార్టీ కార్యకర్తలు, అనుచరులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల సమాచారం తీసుకోకుండా ఎంపిక చేయడం సరైనది కాదని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందివాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోమండల కమిటీ సభ్యులు వడ్డా గాని సైదులు నాయకులు మల్లేష్, రాము, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఒపెన్ స్కూల్ అడ్మిషన్లకు మూడు రోజుల గడువు పెంపు

నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఒపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ ప్రక్రియ ఇప్పటికే ముగిసినప్పటికీ తత్కాల్ అవకాశం ద్వారా మరోసారి అడ్మిషన్లు పొందేందుకు మూడు రోజులు పాటు ఈనెల 27,28,29 వరకు అడ్మిషన్ పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని చెన్నాయి పాలెం ఒపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సైదిరెడ్డి, సహాయ కో ఆర్డినేటర్ దశరథ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈగడువు ముగిసినప్పటికీ విద్యార్థుల కోర్సు పూర్తి కోరకు అప్లై చేయని వారికోసం దరఖాస్తు చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపెన్ టెన్త్(పది) అడ్మిషన్ల కోసం టీసీ,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటోస్,ఇంటర్ అడ్మిషన్లు కోసం టెన్త్ మెమో,టీసీ,కులం ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫొటోస్ తో అప్లయ్ చేసుకోవాలని కోరారు.వివరాలకు 9849573645,8555917912 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్యర్యంలో. శుక్రవారం పట్టణం లోని క్లాక్ టవర్ వద్ద నుండి విద్యార్థినుల , మహిళలతో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై ఏర్పాటుచేసిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ఆడ పిల్లలను చదివించాలని, వారు చదువుకుంటే ఏదైనా సాధ్యమని అన్నారు. చదువువల్ల కలిగే లాభాలను, ఎందుకోసం చదువుకోవాలి అనే విషయాల పట్ల కలెక్టర్ విద్యార్థులను అడిగి వారిలో ఆసక్తి కలిగించారు. 2015 నుండి ప్రారంభమైన జాతీయ బాలికా దినోత్సవం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు, విద్యార్థినులకు వచ్చే మార్చి 8 వ తేదీ వరకు భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యను ప్రోత్సహించడం, మహిళా సాధికారత దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిలలను చదివించడంలో అశ్రద్ధ వహించకుండా వారికి ఏ రంగంలో ఇష్టముంటే వాటిలో ప్రోత్సహించాలని సూచించారు.

అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్ష వద్దు
జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి

తల్లిదండ్రుల పెంపకంలో అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా అన్ని రంగాల్లోనూ సమానంగా ప్రోత్సహించాలని జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తిఅన్నారు. ఆడపిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టంగా ఉన్నాయని, తల్లిదండులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ చింత కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ మోహన్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకన్న, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి సరిత, సీడీపీవోలు సూపర్‌వైజర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వేలసంఖ్యలో దరఖాస్తులు..
పదుల సంఖ్యలో లబ్దిదారులు

- వెల్లువలా రేషన్ కార్డుల కోసం అభ్యర్థనలు
- ఆత్మీయ భరోసా కు అర్హత లేని పేదలు
- స్థానిక ఎన్నికల కోసమే సభలు అంటున్న ప్రతిపక్షాలు

నవతెలంగాణ-దేవరకొండ

జిల్లావ్యాప్తంగా నాలుగు రోజులు ప్రతి వార్డు, గ్రామంలో సభలతో పండుగ వాతావరణం తలపించింది. అధికారులకు దరఖాస్తులు, ప్రజల ఆందోళన, లబ్దిదారుల ఎంపిక ఒత్తిళ్లతో గ్రామసభలు శుక్రవారం ముగిశాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనంతరం పేదలకు లబ్ది చేకూరి పథకాల ఎంపిక వివిధ శాఖల సమన్వయంతో ఉరుకుల పరుగులతో గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. సమగ్ర సర్వేలో ఇచ్చిన దరఖాస్తులకు మించి గ్రామసభలలో వెయ్యిలలో ప్రజల నుంచి వినతులు వచ్చాయి. పేద ప్రజల కోసం చేపట్టిన ఈ నాలుగు పథకాలు అర్హులైన పేదలకు అందుతాయా?, మధ్య దళారుల చేతులకు చేరుతాయా? వేచి చూడాల్సిందే అంటున్న ప్రతిపక్షాలు.

నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయితీలు 8 మునిసిపాలిటీలో180 పైగా వార్డులలో ఈనెల 21వ తేదీ నుండి నాలుగు రోజులు గా నిర్వహించిన గ్రామ ,వార్డు సభలు శుక్రవారం ముగించారు. ప్రతిరోజు గ్రామాల్లో పట్టణాలలో 4 చొప్పున ఒక్క టీం సభలు నిర్వహించారు. ప్రతిరోజు ఏదో ఒక గ్రామ, పట్టణ సభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామసభలలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పథకాలలో లబ్దిదారుల వివరాలు ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



ఇంతవరకు బాగానే ఉన్నా గతంలో ఇదే ప్రభుత్వ అధికారులు నెల రోజులపాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు ప్రతి ఇంటి దగ్గర ఉన్నవి లేనివి వివరాలను ప్రభుత్వ వెబ్సైట్లో నమోదు చేశారు. ఆ విషయాలను గ్రామసభలో ప్రకటించాలని ముందుగా ప్రభుత్వం అనుకున్న ప్రజల నుండి వస్తున్న వినతులు డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రతిరోజు సభలలో వేల సంఖ్యలలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు రావడం అధికారులను ఆశ్చర్యపరిచాయి. వేల సంఖ్యలలో రేషన్ కార్డులు లేని లబ్దిదారులు ఉన్నారా అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు, మునిసిపాలిటీలలో అధికారులకు లబ్దిదారుల ఎంపిక కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. సరైన వ్యవస్థ ఇప్పటికీ స్థానికంగా లేకపోవడం, సిబ్బంది కొరత, రాజకీయ ఒత్తిళ్లు అధికారులకు తలకు మించిన భారంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదల కోసం ఏడాదికి రూ. 12 వేలు చొప్పున ప్రతి కుటుంబానికి అందించే లక్ష్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ముందుకు తెచ్చింది. జాతీయ ఉపాధి హామీ చట్టంలో2023-24 ఏడాదిలో కనీసం 20 రోజులు పని చేసిన వారిని ఎంపిక చేయమని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి గ్రామంలోనూ ఐదు నుండి పదిమంది ల్దారులు కూడా లేరని గ్రామసభల్లో వివరిస్తున్న వివరాలను బట్టి తెలుస్తుంది. ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ ఆచరణలో గ్రామాలలోని పేదలను చైతన్యం చేసి ఉపాధి హామీలో పనిచేసే విధంగా ప్రోత్సహించలేదని విమర్శలు వస్తున్నాయి. ఈ పథకం కొనసాగిస్తే వచ్చే ఏడాది నాటికి లబ్దిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నుండి అధికారులకు ఒత్తిళ్లు వస్తున్నాయి. జిల్లాలో ప్రధానమైన శాఖలను సమన్వయం చేసుకొని గ్రామసభలకు ప్రజలను రప్పించి ప్రభుత్వం ముందుకు తెచ్చిన నాలుగు పథకాల లక్ష్యాలను వివరించడంలో అధికారులు అవస్థలు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది పొందేందుకు ఈ సభలు ఉపయోగించుకుందని విమర్శలు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- వెదిరే బ్రదర్స్ గ్రామ అభివృద్ధికి చేస్తున్న సేవలను అభినందించారు
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదివేల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మునుగుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా నిర్మించిన కళావేదికను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శం నియోజకవర్గంగా తీర్చి దిద్దడంలో భాగంగా మా మొదటి ప్రాధాన్యత విద్యకే ఇస్తున్నామన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో ఉండేలా మౌలిక సదుపాయాల కల్పన ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసింది అని మండిపడ్డారు. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెదిరే బ్రదర్స్ గ్రామ అభివృద్ధికి చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మెగా రెడ్డి , కొంపల్లి పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ వెదిరే విజేందర్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ , బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల నాయకులు మక్కెన అప్పారావు , అనంత స్వామి గౌడ్ , జంగిలి నాగరాజ్ , గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి లింగయ్య , యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల మణి , నియోజకవర్గ ఉపాధ్యక్షులు బోయపర్తి ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

డా. ఏనుగు నరసింహారెడ్డికి అభినందనలు

నవతెలంగాణ -చిట్యాల



ప్రసార భారతి ఆకాశవాణి సర్వ భాషా కవి సమ్మేళనంలో జాతీయ తెలుగు కవిగా ఎంపికైన చిట్యాల ముద్దుబిడ్డ ప్రముఖ సాహితీవేత్త అడిషనల్ కలెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి ఎంపికయ్యారు. ఆయన రచించిన ఇంద్రధనస్సు కవిత వివిధ ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం రాత్రి 10 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం కావడం చిట్యాల మండలానికి , జిల్లాకు గర్వకారణం ఈ సందర్భంగా తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ హసేన , సృజన సామితి అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ల ఆనంద్, డా.సాగర్ల సత్తయ్య , ప్రమోద సాహితి అధ్యక్షులు కందిమల్ల రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, బూర్గు గోపికృష్ణ ,కవయిత్రి కథా విమర్శకులు డాక్టర్ ఉప్పల పద్మ, కవులు పగిడిపాటి నరసింహ, కాసుల ఆంజనేయులు, కంచి రవికుమార్, మిర్యాల ప్రకాష్ , డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



బుద్ధ వనాన్ని సందర్శించిన ఇండియన్ ఎయిర్ పోర్ట్ అథారిటీ బృందం

నవతెలంగాణ-నాగర్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని శుక్రవారం ఢిల్లీకి చెందిన ఇండియన్ ఎయిర్ పోర్ట్ అథారిటీ బృందం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో ,నాగార్జునసాగర్ ఆంధ్ర ప్రాంతం పరిధిలో విమానాశ్రయం నిర్మాణానికై గత కొన్ని రోజులుగా తల పరిశీలన చేస్తున్నారు . దీనిపై నాగార్జునసాగర్ వచ్చిన వీరికి బుద్ధ వనం ఈవో శాసన్, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు ఘనంగా స్వాగతం పలికి మహా స్తూపం సమావేశ మందిరంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా బుద్ధ వనం ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు. అనంతరం వీరు బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి బుద్ధ చరితవనం ధ్యానవనం ,స్థూప వనాలను సందర్శించి మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ బృందంలో పరవింద తివారి, అజయ్ కుమార్, ఏ ఎస్ ఎన్ మూర్తి, శిబి చక్రవర్తి, ఎం. జె బాబు, డీకే మిశ్రా ఉన్నారు. ఈ బృందానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను , బుద్ధవనం చారిత్రక విశేషాలను స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ వివరించారు. వీరితో పాటు ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది నిరంజన్ ,తదితరులు ఉన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా అర్హులైన నిరుపేదలను గుర్తించి కాలయాపన చేయకుండా తక్షణమే ఇండ్లను, రేషన్ కార్డులను ఇవ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను చెత్త బుట్టలో వేయకుండా భద్రపరచాలని, ఎన్నికల మేనిఫెస్టోలో సూచించిన విధంగా ఉపాధిహామీ కూలీలకు ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ.12000 ఇవ్వాలని, ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.15వేల ఇవ్వాలని కోరారు.



గిరిజన గురుకుల బాలుర వసతి గృహంలో జాయింట్ కలెక్టర్ రాత్రి బస

- హాస్టల్ తనిఖీ చేసి వసతులపై ఆరా

నవతెలంగాణ-పెద్దవూర

గిరిజన గురుకుల బాలుర వసతి గృహాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహ పరిసరాల్లో పారిశుధ్యం, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. భోజనాన్ని రుచి చూశారు. హాస్టల్ నిర్వహణపై విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఛార్జీలు, యూనిఫాం, దుప్పట్లు, ట్రంక్ పెట్టె తదితర వస్తువులు ఇచ్చారా? లేదా? అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా మండల స్థాయి అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదవాలని సూచించారు. వసతి గృహంలోనే విద్యార్థులతో పాటు ఆయన బస చేశారు.ఆయన వెంట తహసీల్దార్ సరోజ పావని, మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, ఎంపీడీఓ సుధీర్ కుమార్,ప్రిన్సిపాల్ మంగ్త భూక్యా, ఉపాధ్యాయులు ఉన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

జనవరి, 26 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎన్‌సీసీవిభాగంలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొననున్నట్లుగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎం . స్వామి , ఎన్ . నవీన్ , కె శరత్ చంద్రలకు ఈ అవకాశం పొందారని తెలిపారు.

దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-పెద్దవూర

దాతల సహకారం మరువలేనిదని హాలియా మార్కెట్ చైర్మెన్‌తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డీ అన్నారు. శుక్రవారం మండలం లోని పుల్యాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన రమావత్ పూజ్యానాయక్ జ్ఞాపకార్థం వారి కుమారుడు రామావత్ సీతారాం నాయక్ ఉచితంగా పంపిణీ చేసిన స్పోర్ట్స్ దుస్తులు,పరీక్ష ఫాడ్స్ లను మండల విద్యాధికారి తరి రాముతో కలిసి పంఎణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలద్వారా ప్రభుత్వం పాఠశాలలలో మౌళిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కారక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు కుమార్, లక్ష్మి, మండల నాయకులు నాగిరెడ్డి,కాంట్రాక్టర్ శ్రీనునాయక్, కమిలీ నాయక్,సీ ఆర్పీ సక్రు నాయక్,శ్రీను, రాములు, సేవా నాయక్,చంద్ర శేఖర్, మోతీరాం,లాలుపాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. అర్హులందరికీ అందిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామ సభలో వినిపించే జాబితాలో పేరు లేకపోతే ప్రజలు ఎవరూ ఆదోళన చెందవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ఉందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించే పనిలో ఉన్నారని, వారి విమర్శలను ప్రజలు ఎవరూ పట్టించుకోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇండ్ల విషయంలో స్వయంగా పరిశీలించిన తర్వాతనే అర్హత ఉన్న వారికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల శేఖర్ రెడ్డి, ముసుకు పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి జానీమియా, ఏపీవో రమణయ్య, ఏఈఓ విక్రమ్ సందీప్, గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి పాల్గొన్నారు. తాటికల్ గ్రామసభలో ఎంఈఓ మేకల నాగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఏఈఓ లింగయ్య, నాయకులు గాదగోని కొండయ్య మాజీ ఎంపీటీసీ మిర్యాల చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీంద్ర చారి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కట్టంగూర్ : అర్హులందరికి సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.శుక్రవారం కట్టంగూరు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ది పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ్మా, మాద యాదగిరి, మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్రావు, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశరావు, ఎంఏఓ గిరిప్రసాద్, ఎంపీఓ చలపతి, ఆర్ఏ కుమారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు,ఏపీఓ రాంమోహన్ ఉన్నారు.

పెద్దవూర : మండలంలో 26 గ్రామ పంచాయతీలలో శుక్రవారం చివరి రోజు పెద్దవూర,చలకుర్తి,కోమటి కుంట తాండ,ఉట్లపల్లి,తాండ,గేమ్యా నాయక్ తాండ, పులిచర్ల పంచాయతీ లలో గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించారు.ఈ గ్రామ సభలో లో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ సరోజ పావని ఎంపీడీఓ సుధీర్ కుమార్, ఆర్ డబ్ల్యు ఏఈ దీక్షిత్ కుమార్, సూపరిండెంట్ హఫీజ్ ఖాన్, ఏఓ సందీప్ కుమార్, ఏఎంఆర్పీ ఏఈఈ మల్లయ్య, కార్యదర్శి కార్తీక్ రెడ్డీ, రవీందర్ రెడ్డీ, శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయి అని ఎవరు ధైర్య పడవద్దు అధికారులు అన్నారు. నీలయి గూడెంలో వ్యవసాయ శాఖ అధికారి పార్వతి చౌహన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సభ లో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జాబితా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి వేంకటా చారి, జిల్లా నాయకులు అలంపల్లి జానయ్య, చాగంటి సత్యం, అర్రూరి సైదులు, మాజీ ఉప సర్పంచ్ బాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభలు శుక్రవారంతో ముగిశాయి. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12 వార్డులు ఉండగా రోజుకు మూడు వార్డుల చొప్పున మున్సిపల్ కమిషనర్ శ్రీను ఆధ్వర్యంలో వార్డు సభలను నిర్వహించారు. వార్డు సభల ముగింపు సందర్భముగా మున్సిపల్ కమిషనర్ శ్రీను మాట్లాడుతూ నాలుగు రోజులు నిర్వహించిన వార్డు సభలలో 12 వార్డుల నుండి ఇందిరమ్మ ఇండ్ల కు 172 దరఖాస్తులు, నూతనంగా రేషన్ కార్డుల కొరకు 156 దరఖాస్తులు వచ్చినాయని తెలిపారు. వీటితోపాటు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డులలో చేర్పులు మార్పులకు గాను287 మంది దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అవకతవకలపై ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు ప్రవేశపెట్టిన జాబితాలో అవకతవకలు ఉన్నాయని మండలంలోని కల్వకుంట్ల సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో , గ్రామ కార్యదర్శికి వినతి పత్రంలో అందజేశారు . భూములు ఉన్నవారికి , ఒకే ఇంట్లో రెండు జాబ్ కార్డులు జారీ చేసి వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రకటించటం ఏంటని ప్రశ్నించారు..? గ్రామ సభలో ప్రకటించిన జాబితా ను రే ఎంక్వయిరీ చేసి అర్హులైన లబ్దిదారులకు అందించాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు శివర్ల విరమలు, గ్రామ కార్యదర్శి వంటేపాక అయోధ్య , వంటేపాక రమేష్, ఎర్ర మహేందర్ ఉన్నారు.



ప్రజా సమస్యలను వెలికితీసి రాసేది నవతెలంగాణనే

- సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి యాదయ్య

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలికి తీసేరాసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వానికి అధికారులకు, ప్రజా వ్యతిరేక సమస్యలకు ముందుండి ప్రజా సమస్యల పరిష్కరించే దిశా దశ నలదిక్కుల వార్తలు సేకరించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందించే ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జానకిరామ్, శ్రీను గౌడ్, శేన్న బత్తుల జీవన్ కుమార్, నవతెలంగాణ రిపోర్టర్ జిల్లా నరసింహ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ క్యాండిల్స్ అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని చౌడంపల్లి ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌కు బొల్లు జలంధర్ రెడ్డి రూ.6వేల విలువ గల వాటర్ క్యాండిల్స్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు వెంకన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

అర్హులైన వారికి రేషన్ కార్డులివ్వాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మునగాల



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కా ర్డు ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయకు లు దేవరం వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్ర జాపాలన గ్రామ సభను నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన పలు పథకాల పై తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు కు విన తి పత్రం అందించి మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకు న్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథ కాలు అందించాలని సూచించారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.ఇంది రమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు రైతు లకు కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తాహసీల్దారు దృష్టికి తెచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గడ్డం వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలి

నవతెలంగాణ-చిలుకూరు



విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలని మీట్స్ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మీట్స్ కళాశాలలో బి ఫార్మసీ మూడో సంవత్సరం విద్యార్థులు నిర్మల కాలేజీ ఆఫ్ ఫార్మసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంగళగిరిలో సీఎస్ఐఆర్, డీబీటీ నిర్వహించిన అంతర్జాతీయ సింపోజియంలో పోస్టర్ ప్రజెంటేషన్ విభాగం 2వ బహుమతి గెలుచుకొని విశేష ప్రతిభ కనబరిచిన సందర్భంగా కళాశాలలో విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల శ్రమ, పరిశోధన, దృష్టి అధ్యాపకుల మార్గదర్శకతవల్లే ఈ బహుమతి సాధ్యమైందిన్నారు. ఈ ప్రదర్శన ఫార్మా వైద్య రంగంలో కొత్త పరిశోధనలకు ప్రేరణ కలిగిస్తుందని భవిష్యత్తులో అన్ని రంగాలలో మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

గ్రామ,వార్డు సభల్లో రసాభాస,గందరగోళం

- లబ్దిదారుల జాబితాలో తమ పేర్లను చేర్చలేదని ఆందోళనలు
- ఉపాధిహామీతో సంబంధం లేకుండా కూలీలకు 12వేల ఆర్థిక సహాయాన్ని అందించాలి
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ఆన్లైన్ కానీ దరఖాస్తులు
- మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలంటున్న అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు, వార్డు సభలు పలు చోట్ల రసాభాసగా మారాయి. ఆయా పథకాల్లో అర్హత ఉన్నా లబ్దిదారుల జాబితాలో తమ పేర్లను చేర్చలేదని పలువురు ఆందోళనకుదిగారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామాలు, పట్టణాలలో నిర్వహించే వార్డు సభల్లో నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేయనుంది. ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టాలనుకున్న ఈ కార్యక్రమం జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఉద్రిక్తతకు దారి తీసింది. నిరసనలు, ఆందోళనలు, నిలదీతలు, ఉద్రిక్తతల మధ్య గ్రామ సభలు కొనసాగాయి. గ్రామసభల్లో రసాభాస, అర్హతలున్నా జాబితాలో తమ పేర్లు లేవని అధికారులపై కొందరు గ్రామస్తులు,పట్టణ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సభలు చేపట్టారు. అయితే జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. దీంతో పలుచోట్ల సభలు రసాభస, ఉద్రిక్తంగా మారాయి. తొలి రోజు నుండి శుక్రవారం నాటి చివరి రోజు వరకు కూడా ఉద్రిక్తత, నిరసనల మధ్య అర్హులను పక్కన పెట్టి అనర్హులను జాబితాలో చేర్చారని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు.ఈ క్రమంలో అధికారులు, పోలీసులు కల్పించుకుని గ్రామస్థులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. జాబితాల్లో పేర్లు ఉన్న వారు ఆనందం వ్యక్తం చేస్తుంటే, పేర్లు లేని వారు అధికారులపై మండిపడుతున్నారు. అర్హులను పక్కన పెట్టి అనర్హులను జాబితాలో నమోదు చేశారని దూషణ పర్వం చేశారు. అర్హులందరికీ పథకాలు వస్తాయని, పేర్లు రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నా తమ వరకు వస్తాయో లేదో అనే భయాందోళనతో పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా గురించి వార్తలు చక్కర్లు కొట్టిన నేపథ్యంలో వాటిలో తమ పేర్లు లేవని అనేకమంది సభల వద్దకు చేరుకొని ఆ లిస్టులో మా పేరు ఎందుకు లేదని నిలదీశారు.

కొనసాగిన ఆందోళనలు, నిరసనలు...



జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు,నిరసనలు కొనసాగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి 24 వరకు చేపట్టిన గ్రామ,వార్డు సభలలో జిల్లాలోని సూర్యాపేట, కోదాడ,హుజుర్ నగర్,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించిన సభలో లబ్దిదారులు అధికారులను ప్రశ్నించారు. అధికారులు, నాయకులు ఓపికగా దరఖాస్తు దారులకు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. అలాగే సూర్యాపేట,కోదాడ పట్టణంలో, మండల పరిధిలో పలుచోట్ల ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ గృహాలలో, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ భరోసా, పథకాలలో అవకతకవలు జరిగాయని అధికారులను నిలదీశారు.లబ్దిదారుల పేర్ల లిస్టులో రాకపోవడంతో అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎక్కువ శాతం మేడలు, మిద్దెలు, కోట్ల రూపాయల ఆస్తులు వ్యవసాయ భూములు ఉన్న అనర్హులకే జాబితాలో చోటు దక్కిందని, నిరుపేదలైన లబ్ధిదారులు అర్హులుగా ఉంటే వారికి రాలేదని అధికారులపై గళమెత్తారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో జాబితాలో తమ పేర్లు లేవని అధికారులపై, నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే సందర్భంగా శుక్రవారం స్థానిక 14 వ వార్డులో జరిగిన వార్డు సమావేశంలో అర్హులకు పతకాలు దక్కలేదంటూ బాధితులు ఆందోళన నిర్వహించారు. వార్డులో రేషన్ కార్డు కోసం 350 మంది దరఖాస్తులు చేసుకుంటే కేవలం 49 మందికి మాత్రమే మంజూరు చేసినట్లు అధికారులు లిస్ట్ చదివారని మరీ మిగతా వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా 260 మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆ వివరాలు ఏమి కూడా వెల్లడించడం లేదని మండిపడ్డారు. ఇదిగాక కొందరి దరఖాస్తులను ఆన్లైన్ చేయలేదని విమర్శించారు.ఎలాంటి ఆధారం లేదని ప్రజాపాలనలో ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే తనను ఎందుకు ఎంపిక చేయలేదంటూ ఓ మహిళా కన్నీటి పర్యంతమైంది.ఇంకా అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదంటూ మరికొందరు సమావేశంలో ఉన్న టెబుళ్ల ను కింద పడవేసి ఆగ్రహం వ్యక్తంచేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ సమావేశంలో బాధితులు ఆందోళన నిర్వహించారు.

ఆన్లైన్‌కు నోచుకోని దరఖాస్తులు...



ఆయా పథకాల్లో అర్హత ఉన్నా లబ్దిదారుల జాబితాలో తమ పేర్లను ఎందుకు చేర్చలేదని పలువురు ఆందోళనకు దిగారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో, కొత్త రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు లేవని అర్హత ఉన్నా తమ పేర్లను ఎందుకు చేర్చలేదని పలువురు అధికారులను నిలదీశారు.సూర్యాపేటలోని కొన్ని వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆక్రోశం వ్యక్తం చేశారు. ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ అధికారులను నిలదీశారు. అర్హత ఉన్నప్పటికి తమ పేర్లను ఎందుకు జాబితాలో చేర్చలేదంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. చాలా మందికి భూమి,ఇండ్లు ఉన్నప్పటికీ వారిని ఎందుకు అర్హుల జాబితాలో చేర్చారంటూ నిలదీశారు.

ఉపాధిహామీతో సంబంధం లేకుండా కూలీలకు 12వేల ఆర్థిక సహాయాన్ని అందించాలి

ప్రధానంగా వ్యవసాయ కూలీలకు యేటా రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల ఎంపిక విషయంలో అంతటా ఆందోళనలు జరిగాయి. ఉపాధి హామీ పథకం పనుల్లో 2024-25 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పాల్గొన్న వారి పేర్లను మాత్రమే లబ్దిదారుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యవసాయ కూలీలు తీవ్రంగా వ్యతిరేకించారు. సూర్యాపేట మండలం రామచంద్రపురంలో జరిగిన గ్రామ సభలో పలువురు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వెళితే వచ్చే కూలీకి రెట్టింపు కూలీ ఇతర పనుల్లో లభిస్తుండడంతో తాము విధిలేని పరిస్థితుల్లో ఆ పనులకు వెళ్లామంటున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్ళని కారణంగా తమను ఆత్మీయ భరోసా లబ్ధిని పొందడానికి అనర్హులుగా ఎలా పేర్కొంటారంటూ వ్యవసాయ కూలీలు అధికారులను నిలదీశారు. భూమిలేని నిరుపేద కూలీలందరిని ఉపాధిహామీతో సంబంధం లేకుండా అర్హులుగా గుర్తించి 12వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద లబ్దిదారుల జాబితాలో లేని కొందరు రైతులు కూడా నిరసన వ్యక్తం చేశారు.దీనితో పలు ప్రాంతాల్లో ఆందోళనలు తగ్గించడానికి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారందరికి ఇస్తామని చెప్పి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

మతసామరస్యానికి ప్రతీక జాన్‌పహాడ్ దర్గా

- రూ.400 కోట్లతో పాలకీడు మండల అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పాలకీడు



జాన్‌పహాడ్ దర్గా హిందూ, ముస్లిముల ఆరాధ్య దైవం, మత సామరస్యానికి ప్రతీకని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ సైదులు బాబా దర్గా ఉరుసు ఉత్సవాల ప్రధాన ఘట్టం అయిన గంధం ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముజావర్ జానీ బాబా ఇంటి వద్దనుండి సందల్ ఖానా వరకు పవిత్ర గంధాన్ని ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జాన్ పహాడ్ సైదులు బాబాను దర్శించుకోవడం తన అదృష్టమని, ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం తమ ప్రభుత్వానికి ఇవ్వాలని ప్రార్థించానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మండలాభివృద్ధికి అధిక ప్రాధాన్యత పాలకవీడు మండలంలో ఒక్క సంవత్సరంలోనే రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, జానపహాడ్‌లో రూ.1.30 కోట్లతో రోడ్లు, టాయిలెట్‌లు లాంటి ఎన్నో మౌళిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.270 కోట్ల రూపాయలతో జవహర్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి సామర్థ్యాన్ని 5,600 ఎకరాల నుండి 10,000 ఎకరాలకు నీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడానని, లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి భూమి సేకరించటం పూర్తి అయినదన్నారు. ఇటీవలే అట్టి ప్రాంతాన్ని సందర్శించి మెటల్ రోడ్డుకు కోటి రూపాయలు మంజూరు చేయించినట్టు తెలిపారు. రూ.33.80 కోట్లతో బెట్టె తండా లిఫ్ట్ ఏర్పాటుకు పనులు, భూ సేకరణ మొదలు పెట్టాలని, అధికారులను ఆదేశించారు.

గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 30 కోట్లతో డబుల్ రోడ్డు, 9 కోట్లతో అలింగాపురం నుండి పాలకీడు వరకు డబులు రోడ్డు, 7.5 కోట్లతో బెట్టే తండా చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, 3.5 కోట్లతో బెట్టేతండా నుండి శు న్యపహాడ్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, 1.8 కోట్లతో, మూసి ఒడ్డు నుండి సింగారం వరకు పాలకీడు మండల కేంద్రంలో ప్రజలకి సత్వర సేవలు అందించేందుకు 2.6 కోట్లతో తహసీల్దార్ కార్యాలయం, 2.6 కోట్లతో పోలీస్ స్టేషన్, 2.6 కోట్లతో ఎంపిడిఓ కార్యాలయం నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభం చేసుకున్నామని,1.4 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నామని మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద 5 కోట్లతో సిసి రోడ్లు నిర్మించామని, రూ.60 లక్షలతో త్రాగు నీరు వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా అర్హత వున్న అందరికీ ఐదు లక్షలు, ఎస్సీ ఎస్టీ వాళ్లకు అదనంగా మరో లక్ష ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. క్యాబినెట్ మొత్తం కలసి మన రాష్ట్ర ప్రజలందరికీ అన్ని పథకాలు అందించే దిశగా ప్రణాళిక రూపొందించమని, గత వానకాలం పండిన పంట ప్రతి గింజ కొనుగోలు చేశామని భారత్ దేశంలోనే వరి ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నుల తో తెలంగాణ అగ్రగామిగా ఉందని, యాసంగి 100 లక్షల మెట్రిక్ టన్నులు రావొచ్చు అని, సన్న రకాల వడ్లకు చెప్పినట్లు 500 నస్ ఇచ్చామని, ఈ రబీ లో కూడా సన్నాలకు బోనస్ ఇవ్వబోతున్నమని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, ఆర్‌డిఓ శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ బెల్లకొండ విజయలక్ష్మి నర్సింహారావు, వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా హుస్సేని, మాజీ ఎంపిపి గోపాల్, జడ్పీటీసీ మోటిలాల్, ముజవర్ జానీ బాబా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల



అర్హత కలిగిన పేదలందరికీ సంక్షే మ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం కొక్కిరేణి లో ప్రజా పాలన గ్రామ సభలో తహసీల్దారు వలిగొండ ఆంజనేయులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించా లని సూచించారు. ప్రజా పాలన గ్రామ సభలో కేవలం దరఖాస్తులు మాత్రమే చదివి లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం సరైందికా దన్నారు.కేవలం ప్రచార ఆర్భాట మే తప్ప ప్రజలకు ఒరిగిందేమీలే దని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో మాజీ సింగిల్ విండో చైర్మ న్ మేదరమట్ల వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వ ట్టేపు సైదులు, సీపీఐ(ఎం) గ్రామ కార్య దర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావుల పేట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

- డీఎస్పీ జి.రవి

నవతెలంగాణ-సూర్యాపేట



జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సూర్యాపేట డీఎస్పి జి రవి అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఎంఎిఎం పాఠశాలలో 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు,పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి వేతనాలు లేనప్పటికీ ప్రభుత్వ, ప్రజాసేవ ఉచితంగా చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలబడతారని తెలిపారు. తాము చదువుకున్న కాలంలో ఎంతో పేద స్థితిలో ఉండి కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంత మంచి సౌకర్యాలతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు టీఎస్ జే ఏ నాయకులు డీఎస్పీని బొకేతో ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఏడాది వార్షికోత్సవ కార్యక్రమానికి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. అందులో భాగంగానే పేద విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసమే తమ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు యాకయ్య, అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నాగబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి, నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్, తాప్సి అనిల్, పడి శాల నాగయ్య, యాతాకుల మధుసూదన్ పాల్గొన్నారు.

ఆర్టీజన్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ఆర్టీజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మెన్ యన్నమల్ల నరేందర్, జిల్లా కన్వీనర్ కొండ నకులుడు
- ఆర్టీజన్లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసిన సీఐటీయూ రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఆర్టీజన్ల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో ఫిబ్రవరి 20న హైదరాబాదులోని విద్యుత్ సౌధను ముట్టడిస్తామని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మెన్ యన్నమల్ల నరేందర్, జిల్లా కన్వీనర్ కొండ నకులుడు హెచ్చరించారు. పట్టణంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఆర్టీజన్‌లకు శుక్రవారం సీఐటీయూ రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ ఆర్టిజన్లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్‌ను ఆర్టిజన్లకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్‌ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవ హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్‌లుగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. అరకొర వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా చైర్మెన్ మేడె మారయ్య, ఉపాధ్యక్షులు హరిదాస్యం సత్యబాబు, జిల్లా కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసి గుంపుల యాకయ్య, ఆర్టిజన్ ల జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా వైస్ చైర్మన్ చినపంగి తిరపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, కన్వీనర్ సంకేపల్లి దయాకర్ రెడ్డి, కో కన్వీనర్ దొమ్మాటి మురహరి, అడ్వైజర్ పల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య, కో కన్వీనర్ శ్రీనివాస్, కో చైర్మన్ పగడాల విజయ్ ప్రకాష్, ఉపాధ్యక్షులు రామచంద్రు, గద్దల జగన్, నెమ్మికంటి గోపికృష్ణ, ముందుండి నగేష్, వీరభద్రం, వీరస్వామి, రామకృష్ణ, మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి, జి, దీప్తి, పి, లక్ష్మమ్మ జి, శివలీల, ఎండీ సఫియా, ఈశ్వరమ్మ శ్రీవిద్య గురు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కన్నీటి గోస

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడటౌన్



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కన్నీటి గోసే మిగిలిందని, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి ఆందోళనలో ఉన్న రైతుల పంటపొలాలకు నీళ్ల అందించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోదాడ పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వంపై నిప్పుల చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి కావడంతోనే సకాలంలో రైతులకు నీరు అందక కన్నీటి గోస మిగిలిందన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో లిఫ్టుల పేరిట కోట్ల రూపాయల ప్రజాధనంతో ప్రకటనలు ఇస్తున్నారే కానీ ఒక్క లిఫ్టు పూర్తి చేయలేదని విమర్శించారు. లిఫ్ట్‌ల పేరిట ఉత్తంకుమార్ రెడ్డి సంచులు నింపుకున్నారని ఆరోపణ చేశారు. మాదారం సింగారం రెడ్ల కుంట ఎత్తిపోతల నుంచి ఇప్పటికి ఒక ఎకరాకు కూడా చుక్కనీరు అందలేదని ఇక మోతే కు పాలేరు నుంచి సాగునీరు రప్పిస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఎలా పరుగు పెడుతుందో గ్రామ సభలే సాక్షిభూతాలన్నారు. రెండు నియోజకవర్గాల్లో వారి అభివృద్ధి శంకుస్థాపన చేసిన శిలాఫలకాలలోనని ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా పోయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అజయ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు నయీం మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్, జానకి రామాచారి, మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్, మండల నాయకులు ముత్తవరపు రమేష్, సురేష్ నాయుడు, ఇమ్రాన్ ఖాన్, తాళ్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీసు పహారా నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన దుస్థితి

- గ్రామ సభల్లో పెల్లుబికిన ప్రజా వ్యతిరేకత మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం చాలా దారుణమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలను ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి నుండి ప్రజల ఆలోచనలు మళ్లించి మభ్యపెట్టి పబ్బం గడుపుకోవడానికే ఈ గ్రామ సభలు అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిస్తం, అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు. రుణమాఫీ,రైతు భరోసా, పంట బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని,సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఏ ఒక్క గ్రామ సభలో కూడా ఎన్ని ఇండ్లు ఇస్తారని, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తారని చెప్పలేదు, దీంతో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు తునికి సాయిలు, మాజీ ఎంపీటీసీ నరేష్, మాజీ సర్పంచ్ ఈరోజీ, సుధాకర్, వెంకన్న సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాసేవలో మీ సహకారం మరువలేనిది'

నవతెలంగాణ-సూర్యాపేట

ఐదేళ్లుగా వార్డుకు కౌన్సిలర్‌గా ప్రజలకు చేసిన సేవలో వార్డు కు చెందిన మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, ఇతర సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని అన్నారు. శుక్రవారం స్థానిక 23వ వార్డులో రాజీవ్‌నగర్ బతుకమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆర్పీలు ఇతర సిబ్బందిని ఆమె పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తనతో కలసి ఐదేళ్లు పని చేసిన సిబ్బందిని సన్మానించి బట్టలు పంపిణీ చేసి వారితో కలసి మధ్యాహ్న భోజనం చేసి మాట్లాడారు. ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలందరికి ఐదేళ్ళు అందుబాటులో ఉండి పని చేశానని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య ఇతర సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సహకరించారన్నారు. మురికి కాలువల్లో నీరు నిలిచినా, చెత్త పేరుకుపోయినా, నల్లాలు, వీధిలైట్లు రాకున్నా ఇతర ఏ సమస్య అయినా ప్రజలు తనకు చెప్పగానే వెంటనే సిబ్బంది స్పందించి పని చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రజా సేవ చేసేందుకే కౌన్సిలర్‌గా పోటీ పడి గెలిచి ఐదేళ్ళు వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా కంటికి రెప్పలా కాచుకు న్నానని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో వార్డులో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశానని గుర్తు చేశారు. కౌన్సిలర్‌గా పదవి ముగిసినా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఈ ఐదేళ్ళ పదవికాలంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, వార్డు యువతకు, వార్డు ప్రజలకు చిన్న పెద్దలకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

పేద ప్రజల సంక్షేమం కోసమే పథకాలు

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ఏర్పాటు చేసిందని వాటిని అమలు పరిచేందుకే నేడు గ్రామ సభలను ఏర్పాటు చేసి అందరికీ అందేలా చర్యలు చేపడుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో నిజమైన పేద ప్రజలకు అన్ని పథకాలు అందుతాయని, ఎవరైనా తమ పేర్లు జాబితాలో లేనట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎవరు ఆందోళన వద్దన్నారు. గ్రామంలో మహిళలు గ్రామసభ వద్ద తమకు గ్రామంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. గ్రామంలో అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని గ్రామపంచాయతీ భవనం మధ్యలో ఆగిపోయిందని గ్రామంలో పూర్తిగా తీసుకువచ్చారు. అంగన్వాడి భవనాన్ని రూ.25లక్షలతో నదులు అందజేసి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జాజిరెడ్డిగూడెం సూర్య నాయక్ తండ గ్రామాల్లో గ్రామ సభ్యలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో పలువురు మహిళలు తమకు పథకాలు పేరు లేవని లబ్ధిదారులు నిరసన తెలిపారు. అధికారులు సర్ది చెప్పి తిరిగి అప్లికేషన్ తీసుకుంటామని ఏ ఒక్కరు నిరాశకు చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సత్యనా రాయణరెడ్డి, ఎంపీ ఓ గోపి, మండల వ్యవసాయ అధికారి గణేష్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే.సైదా



నవతెలంగాణ-మునగాల

అర్హత కలిగిన పేదలందరికి ప్రభు త్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా అన్నారు. మండలంలోని జగన్నాథపురంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనితో నిమిత్తం లేకుండా భూమిలేని నిరుపేదలకు 12వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని దినాలు చేయాలని నిబంధన పెట్టడం సరైనది కాదని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమి టీ సభ్యులు వీరబోయిన వెంకన్న, వెంపటి వీర బ్రహ్మం, శాఖా కార్యదర్శులు భూతం వెంకన్న, దైద సైదులు, ఎస్ కె ఖజాభీ, ఎస్కే ఖాదర్, పాల్గొన్నారు.

సర్వేల పేరుతో కాలయాపన సరికాదు

నవతెలంగాణ-మునగాల

సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కాలయాపన చేయటం సరైంది కాదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఆరు గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేలు, రైతు భరోసా వెంటనే అందించాలన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు మున్సిపాలిటీ జనరల్ బాడీ చివరి సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ మున్సిపాలిటీ చివరి జనరల్ బాడీ సమావేశం ఈనెల 25వ తేదీన జరగనుంది మేరకు మున్సిపాలిటీ నుండి కౌన్సిలర్లకు సమావేశానికి సంబంధించిన ఎజెండా కాపీలను మినిట్స్‌లో పరిపాలన ఆమోదం కోసం వివిధ పనులకు సంబంధించిన ఎస్టిమేట్లను పెండింగ్ బిల్లులు మరియు వివిధ పనులకు సంబంధించిన వివరాలను కౌన్సిలర్లకు అందజేశారు సమావేశంలో చర్చించి కౌన్సిలర్ల ఆమోదం తెలియజేయాల్సి ఉంది జనవరి 27వవ తేదీతో కౌన్సిలర్ పదవి కాలం ముగియనంది కొత్త పాలకవర్గం అయ్యేవరక స్పెషల్‌ఆఫీసర్లకు మునిసిపాలిటీ ల బాధ్యత ప్రభుత్వం అప్పజెప్పనుంది.

విద్యార్థులకు షూలు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండల పరిధిలోని మర్యాల గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 26 మంది విద్యార్థులకు బూట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. మంచి మనసుతో ముందుకొచ్చి విద్యార్థులకు షూస్, సాక్స్‌లు పంపిణీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశ్రితదేవి, టీచరు రాము,గ్రామ అభివృద్ధి కమిటీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

యాదాద్రి భువనగిరి

శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

అండర్‌పాస్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. భువనగిరి ప్రభుత్వ ఐటిఐ నుంచి పెంచికలపహాడ్ టూ రామకృష్ణాపురం వేములకొండ భువనగిరి, వలిగొండ, ఆత్మకూరు, మోటకొండూర్ సంబంధించిన 40 గ్రామాలకు వండర్ పాస్ ఎంత ఉపయోగపడుతుందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అండర్పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిలివేరు ఎల్లయ్య, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, కో కన్వీనర్ మందాడి సిద్ధారెడ్డి, కళ్యాణ్ సుదర్శన్ రెడ్డి, కంచి మల్లయ్య, సిల్వర్ మధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- ముగిసిన గ్రామ సభలు

నవతెలంగాణ-గుండాల



అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియని అన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లు రానివారు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, యాదాద్రి ఏసీపీ రమేష్ కుమార్, మండల తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శంకరయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభ ప్రారంభమైన వెంటనే ముందుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడి వెలుతాడని అధికారులు చెప్పడంతో లబ్ధిదారుల జాబితా చదివి వినిపించే అంతవరకు ఎమ్మెల్యే ఉండాలని ప్రతిపక్ష పార్టీలు అనడంతో ఒక్కసారిగా అధికారపక్ష, ప్రతిపక్ష పార్టీల మధ్యన పెద్ద ఎత్తునగందరగోళం, మాటల యుద్ధం ఏర్పాటుతుండడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలుగజేసుకొని ఇతర మండలాల్లో అభివృద్ధి, గ్రామసభలలో పాల్గొనవలసి ఉందని, చిన్న చిన్న పొరపాట్ల వలన అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకుంటే ఎవరూ ఇబ్బంది పడవద్దని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజా రామ్, తహసిల్దార్ రవికుమార్, ఎండిఓ రాములు నాయక్, ఎంఎఓ అపర్ణ ఎంఓ రమేష్ పంచాయతీ సెక్రటరీ తుమ్మల ఆనంద్ కుమార్, ఎపిఎం ఫకీరయ్య, ఏఈఓ మనీషా, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు జన్నాయి కోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, బీసుందర్ గౌడ్ యాస బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాస కవిత ఇంద్రారెడ్డి దిగోజు నరసింహ చారి, అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, రచ్చగోవర్ధన్, బొబ్బలఇంద్రారెడ్డి,దొంతరబోయిన భాస్కర్, గజరాజ్ కాశీనాథ్,రాచమల్ల సత్తయ్య, పంజాల వెంకన్న, పోత గాని మల్లేశం, ఎండి హైమద్, మజ్జిగ నరేష్, ఎలిమినేటి మురళీకృష్ణ, తొండల అనిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గత మూడు రోజులుగా హడావుడిగా నిర్వహించిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. అర్హుల జాబితాలో అనర్హుల పేర్లే అధికంగా ఉన్నాయంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. శుక్రవారం మండలంలోని వాయిల్లపల్లి, మర్రిబాయితండ, రాధానగర్ తండ, సర్వేలు, వెంకబాయితండ, వాచ్య తండాలలో గ్రామసభలు నిర్వహించారు. పూర్తి దరఖాస్తులు వెరిఫికేషన్ చేయకుండా గ్రామసభ ఎందుకు నిర్వహిస్తున్నారని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీలు దోటి జంగయ్య, ఆత్కూరి రాములు లతోపాటు మరి కొంతమంది యువకులు మహిళలు అధికారులను ప్రశ్నించారు. పేద కూలీలందరికీ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతకాయల నరసింహ కోరారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలను మండల ప్రత్యేక అధికారి జయశ్రీ పర్యవేక్షించారు. అధికారులు దీన్ దయాల్ రావు, తహసిల్దార్ ఎం కృష్ణ, మమత, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, శ్రీనాథ్ రెడ్డి, బాలచందర్ జానయ్య బాలకృష్ణ శివకుమార్ వర్షిత పాండు, నవ్య, శశిబిందు, అనురాధ, పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మండల పరిధిలోని పటేల్‌గూడెం గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. పలువురు గ్రామస్తుల నుండి దరఖాస్తులు తీసుకున్నారు. తాసిల్దార్ అంజిరెడ్డి, ఏడిఏ పద్మావతి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, సుంకరి విక్రమ్, మాజీ ఉప సర్పంచ్ బంద్రు లక్ష్మి ఆంజనేయులు, మంగ అయిలయ్య మంత్రి మహేష్, ప్రత్యేక అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మోటకొండూరు: మండల కేంద్రము లోని పలు గ్రామాల్లో గ్రామ సభలు శుక్రవారం రోజుతో ముగిశాయి వర్టూరు, సికిందర్ నగర్, ముత్తి రెడ్డి గూడెం, దిలావర్‌పూర్ గ్రామాల్లో అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు లబ్ది దారుల పేర్లు చదివి వినిపించారు పేర్లు రాని వారు ఆందోళన చేశారు వారికి అధికారులు పోలీసులు సర్ది చెప్పి గ్రామ సభలు ముగించారు.

లబ్ధిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాపాలనలో ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రైతుఆత్మీయ భరోసా లబ్ధిదారులను గ్రామసభలలోనే ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ఆర్యవైశ్య భవనంలో సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీల సమావేశం సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలతో సంబంధం లేకుండా, అధికార పార్టీ నాయకుల ప్రోత్సలంతో లబ్ధిదారులు ఎంపిక చేయడం సరికాదన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి జరిగిన గుణపాఠం, కాంగ్రెస్ ప్రభుత్వానికి జరుగుతుందని పేర్కొన్నారు. కౌలు రైతులకు ఆత్మీయ భరోసా ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆలేరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, ప్రాంతానికి సాగు త్రాగునీరు అందించే ప్రాజెక్టులను చేపట్టాలని, వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఎమ్మెల్యే తమ ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని తెలియజేశారు. కార్మికులు, కర్షకులు పేదలకు అండగా సీపీఐ(ఎం) నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు బోలగాని జయరాములు, ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, పీఏసీఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ మోరి గాడి చంద్రశేఖర్, మోరిగాడి రమేష్ ,జూకంటి పౌలు ,వడ్డేమాను బాలరాజు, ఘనగాని మల్లేష్ , నల్ల మాస తులసయ్య, తాళ్లపల్లి గణేష్ ,పిక్క గణేష్ ,గొడుగు శాంత దాస్, మిట్ట శంకరయ్య ,బొప్పిడి యాదగిరి, సంగీ రాజు, చెన్న రాజేష్ ,అందే అంజయ్య ,భువనగిరి గణేష్, కాసుల నరేష్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నమాత్‌పల్లిలో గ్రామసభ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక సభ నిర్వహించిన ముఖ్యఅతిథిగా ఆర్డిఓ కృష్ణారెడ్డి హాజరై, మాట్లాడారు. ప్రజాపాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతుబంధు పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి భరత్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్లంల జంగయ్య యాదవ్, ఎస్కే సైదులు, స్వరూపంగా శ్రావణ్, జిట్టా అనిత అశోక్ రెడ్డి, జ్యోతి రమేష్ గౌడ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి కె .సత్యనారాయణ



నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ కోరారు. శుక్రవారం భువనగిరి లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (నెంబర్2)లో జరిగిన 'జాతీయ బాలికా దినోత్సవం' సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, వైట్ డ్రెస్, టై, బెల్ట్, షూలను అందజేశారు. సమాజంలోని "చెడును వినం, చెడును చూడం, మరియు చెడును మాట్లాడం" అని, మంచిగా చదువుకుంటాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళి, సామాజిక కార్యకర్తలు అంజయ్య, వినోద్, వెంకటేష్, బాలేశ్వర్, నాయకులు వడిచెర్ల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత, వనిత, మమత పాల్గొన్నారు.

చేనేత జౌళి శాఖ జిల్లా నూతన అధికారిగా పద్మ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారిగా చేనేత, జౌళి రీజినల్ డైరెక్టర్ బి పద్మ (ఫుల్ అడిషనల్ ఛార్జ్) బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి తెలంగాణ నేతన్న పథకం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గతంలో మూడు సంవత్సరాల కాల వ్యవధి ఉన్న ఈ పథకం రెండు సంవత్సరాలకే వర్తిస్తుందన్నారు. చేనేత కార్మికుల వారి వేతనంలో 8 శాతం జమ చేసినట్లయితే ప్రభుత్వం 16 శాతం వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. మర మగ్గం కార్మికులు వారి వేతనంలో 8 శాతం జమ చేస్తే ప్రభుత్వం ఎనిమిది శాతం ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ నేతలకు భద్రత.. ఈ పథకం 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల చేనేత, మరమగ్గాల కార్మికులు మరణించినట్లయితే వారి నామినీకి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ నేతన్న భరోసా.. ఈ పథకంలో జియో ట్యాగ్ నెంబర్ కలిగిన చేనేత కార్మికులకి సంవత్సరానికి రూ.18 వేలు, అనుబంధ కార్మికునికి అరువేల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. పై మూడు పథకాలు ఫిబ్రవరి 1 నుంచి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

కలుషితమౌతున్న బోరు నీరు

నవతెలంగాణ-బీబీనగర్

రాయరావుపేట గ్రామం నుండి వెళ్లే డ్రెయినేజీ వాటర్ జమీలపేటకు వెళ్లే రోడ్డు బంధం వద్ద చిన్నపాటి కుంటలా మారి మంచినీటి బోరు నీరు కలుషిత అవుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి డ్రైనేజీ నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీళ్ల కలుషితం కావడంతో జమిల పేట ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిచో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి రేస్ రామచంద్ర రెడ్డి, లక్ష్మయ్య, బాలయ్య బాల్ రాజ్, ఈశ్వర్, శ్రీకాంత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-మోటకొండూరు

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై నాగుల ఉపేందర్‌ని శుక్రవారం యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశిస్తూ ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలకు మద్యానికి యువత బానిస కాకూడదని నిండు జీవితాలను బలి చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్ ,కందుల చిరంజీవి, బొట్ల నాగులు, గోశన శివ కుమార్, పచ్చి మట్ల రాజు, పచ్చిమట్ల మధు కుమార్, చొప్పరి వెంకటేష్, పేరబోయిన కార్తీక్, గువ్వ మహేష్, వట్టిపల్లి మధు, అడ్డ మడుగు నాగరాజు,కొల్లూరి రంజిత్, బాల్ద మధు, గవ్వల సిద్దులు, భూమండ్ల ఉమేష్, గజరాజు మధు, పల్లె అరుణ్, పల్లె వినయ్, గువ్వ నరేష్, కుక్కల సిద్దులు, చెక్క రాజు,తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

నవతెలంగాణ-చౌటుప్పల్



నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు. శుక్రవారం ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని మహిళల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఆ ప్రభావం ముందుగా మహిళలపై పడుతుందని తెలిపారు. పాలకుల విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పొంతన లేని రీతిలో పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయరంగంలో మహిళలు అత్యధిక శాతం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటా, బయట చాకిరితో చాలీచాలని ఆదాయంతో నలిగిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తగిన నిధులు కేటాయించకుండా ప్రభుత్వాలు మహిళలను మోసం చేస్తున్నాయన్నారు. మహిళలపై పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. కేరళ రాష్ట్రంలాగా రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షురాలు చింతకింది శారద, జిల్లా కమిటీ సభ్యురాలు జయమ్మ, ఆండాలు, శారద, సుజాత, లావణ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో పీఆర్‌టీయు మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ, క్యాలెండర్లను ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఎంఈఓ గురువారావులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాలోనే చౌటుప్పల్ మండలం ప్రథమస్థానంలో ఉండే విధంగా చూడాలని సంఘం నాయకులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, ఎస్.శ్రీనివాస్, కె.నర్సింహారెడ్డి, జి.భాస్కర్, సీహెచ్.నర్సయ్య, ఎం.యాదయ్య పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై జాతీయ సదస్సు, శిక్షణా తరగతులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి శుక్రవారం, స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ విద్యా ప్రముఖత, క్లినికల్ ట్రయల్స్, డేటా మేనేజ్‌మెంట్, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అనే అంశాలపైన క్లిన్‌ఆక్సీ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లిన్‌ఆక్సీ సీఈఓ సతీష్ వేమవరపు, ప్రతినిధులు డాక్టర్ కె రమాకాంత్, రవితేజ శిక్షణ తరగతులు నిర్వహించారు. కళాశాల చైర్మన్ అనిత, సెక్రటరీ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ ఉదయకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే హేమమాలిని మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్, ఫార్మకోవిజిలెన్స్, రేగులటరీ అఫైర్స్, ఫార్మా ఇండస్ట్రీ ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగ పడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా మత్స్యగిరి, ఏఓ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిని కమ్మేస్తున్న పొగ మంచు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉదయం 9:00 గంటలు అవుతున్నా పొగ మంచు భారీగా కమ్మేస్తుంది. శుక్రవారం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిని పొగ మంచు కప్పేసింది. వాహనదారులు లైట్లు వేసుకొని నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. జాతీయ రహదారిపై పొగ మంచు రావడంతో వాహనదారులు నెమ్మదిగా లైట్లు వేసుకొని జాగ్రత్తగా ముందు వాహనాలను చూసుకుంటూ వెళ్తున్న పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని ఎక్కడ కూడా సడన్ సెలబ్రేకులు వేయకుండా జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు.పొగ మంచు కారణంగా ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ముందు వాహనాల చూసుకుంటూ నెమ్మదిగా వెళుతున్న వాహనదారులు

'భూభారతి భూచట్టాలు'పై నేడు సెమినార్

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి భూచట్టాలు అనే అంశంపై నేడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐలు ఆధ్వర్యంలో జరిగే సెమినార్‌కు హాజరై జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. భువనగిరిలో శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. భూభారతి భూ చట్టాలు అనే అంశానికి భూచట్టాల నిపుణులు ఎం సునీల్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి హాజరవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి అనేక సమస్యలు వచ్చాయని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధరణి స్థానంలో 'భూభారతి' అనే పేరు పెట్టి, ధరణిలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా మార్పులు తీసుకురావడం జరిగిందని కొత్తగా వచ్చిన ప్రభుత్వం అంటుంది. చట్టం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని నేడు జరిగే సెమినార్‌కు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వసోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి నేహాల్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి



కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీతో టీచర్స్ కాలనీ అండర్ పాస్‌లో నీరు వచ్చి నిల్వ ఉండడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ బైపాస్ పక్కన ఉన్న కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీని, అండర్ పాస్ ను సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి, మరమ్మతులు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ పాస్ పైభాగాన కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీ కావడంతో నీరు ప్రవాహంగా మారి అండర్ పాస్ చుట్టుపక్కల గల రోడ్లో నీరు నిలువ ఉంటుందన్నారు. నీరు కిందికి జారడంతో అండర్ పాస్ లోకి వెళ్లిన నీరు నిలువ ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడేటట్లు, జారిపడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజ్ ని మరమ్మత్తు చేసి ప్రమాదాలకు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, సిపిఎం పట్టణ నాయకులు శివ, రాహుల్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రకాశ్, శ్రీనివాస్

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 23న పట్టణకేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల 24వ మహాసభల్లో చౌటుప్పల్ మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులుగా దాసరి ప్రకాశ్, తీగుళ్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం వారు మాట్లాడారు. మండలంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు. మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు.

నేడు త్రిబుల్ ఆర్ బాధిత రైతుల చలో కలెక్టరేట్

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి భూనిర్వాసితులకు భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాలు, అఖిలపక్షాల ఆధ్వర్యంలో నేడు (ఈనెల 25న) కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం రైతుల వద్ద భూమి సేకరించారని, నిబంధనల ప్రకారం హైదరాబాదుకు 40 కిలోమీటర్ల దూరం ఉండాల్సి ఉండగా భువనగిరి, రాయగిరి ప్రాంతాల్లో కేవలం 28 కి.మీ దూరం మాత్రమే ఉండడంతో రైతులు విలువైన భూములను నష్టపోవాల్సి వస్తుందన్నారు. కావున మార్కెట్ రేట్ ప్రకారం మూడింతలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఎకరం నాలుగు కోట్ల రూపాయలు ఉందని, భూమికి పన్నెండు కోట్లు, మండల పరిధి గ్రామాల్లో రెండు కోట్ల రూపాయలు ఉన్నదని, ఆరు కోట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అ భూములకు మూడింతలు ఇచ్చి భూనిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు జరిగే రైతుల మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా రైతుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్ నాయకులు కందుల హనుమంతు, అంబటి సురేందర్ రెడ్డి, బోళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండల త్రిబుల్ ఆర్ బాధిత రైతు తన కుటుంబ సభ్యులతో పాటు రావాలని రైతులు, రైతు శ్రేయోభిలాషులు రైతు సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఎకరాకు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలని గ్రామీణ ప్రాంతంలో ఎకరాకు మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని తెలిపారు.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ ను పెడితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వం 28 కిలోమీటర్లకు మార్చిందని అన్నారు.కలెక్టరేట్ ధర్నాను చౌటుప్పల్ వలిగొండ భువనగిరి గజ్వేల్ మండలాల భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

భువనగిరి: గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ త్రిబుల్ ఆర్ రోడ్డు అలాట్మెంట్ మార్చాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ తర్వాత ఆ సమస్య ఊసే ఎత్తలేదు. నాడు అధికారంలో ఉండి నేడు ప్రతిపక్షంలో కొచ్చిన బీఆర్ఎస్ అదే సమస్యపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతోంది. ఈ విచిత్ర సంఘటనను చూసి ప్రజలు ఓడలు బండ్లు కావడం అంటే ఇదే అని అనుకుంటున్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మొదట పేర్కొన్న విధంగానే ఉండాలని డిమాండ్ చేస్తూ తమ గళాన్ని విప్పుతుంది. అందులో భాగంగా శనివారం ఈ నెల 25 వ తేదీ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

సందీప్ పాఠశాల 33 వ వార్షికోత్సవం

నవతెలంగాణ -క్లాక్ టవర్



నల్గొండ పట్టణంలో సాగర్ రోడ్డులో గల సందీప్ ఉన్నత పాఠశాల 33 వార్షికోత్సవం శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలసాధన సమితి అధ్యక్షుడు దుచ్చెర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పాఠశాల వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. క్రమశిక్షణ పాఠశాలగా, ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి పాఠశాల సిబ్బంది , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను మోడీ పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ప్రధాని నరేంద్ర మోడీ రైతు సమస్యలు పరిష్కరించాలని, జిల్లా ఎస్ కే యం నాయకులు కొల్లూరి రాజయ్య మంగ నరసింహులు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రాక్టర్, వాహన, మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో రహదారి బంగ్లా వద్ద శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ముసాయిదాను ఉపసంహరించుకోవాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని తెలియజేశారు. పలు సమస్యలపై జనవరి 26న ట్రాక్టర్, వాహన ,మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడాల సోమన్న,ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, నమిలి అంజిబాబు పాల్గొన్నారు.

రసాభాసగా తుంగతుర్తి గ్రామసభ

- ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్న గ్రామస్తులు.
- సభ నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాల అమలుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ తుంగతుర్తిలో రసాభాసగా మారింది.సాక్షాత్తు శాసనసభ్యులు మందుల సామేలు ప్రసంగాన్ని అడ్డుకున్న గ్రామస్తులు,ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎమ్మెల్యే కాన్వాయ్ బయటికి వెళ్లడానికి మార్గం సుగమం చేశారు.ఒక దశలో కాన్వాయ్ ని చుట్టుముట్టిన గ్రామస్తులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.అంతకుముందు గ్రామసభ ప్రారంభం కావడంతో గ్రామ కార్యదర్శి పథకాలను వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడబోగా పలువురు గ్రామస్తులు పథకాలలో లబ్ధిదారుల పేర్లు చదివిన తర్వాత మాత్రమే ఎమ్మెల్యే మాట్లాడాలని పట్టుబట్టారు.దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది.తీవ్ర ఘర్షణగా మారింది.పలువురు రైతులు తమకు రైతు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలు ఏవి పారదర్శకంగా అమలు కావడం లేదని మహిళలు గొంతు ఎత్తారు. తమకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అర్ధాంతరంగా సమావేశం ముగించుకుని వెళ్లిపోయారు. అనంతరం అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక పోలీసుల సహకారంతో గ్రామసభ ముగించారు. గ్రామసభలో తమ సమస్యలు అడగడానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడం,ప్రజల నుండి తీవ్ర నిరసన ఎదురు కావడంతో అటు అధికారులు స్థానిక శాసనసభ్యులు జీర్ణించుకోలేకపోవడం గమనార్హం.ఉదయం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు అధికారులను నిలదీశారు.

గందరగోళం మధ్యన వార్డు సభ



తిరుమలగిరి : మున్సిపాలిటీ 12వ వార్డులో శుక్రవారం నిర్వహించిన వార్డు సభలో నాలుగు గ్యారెంటీ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం నిర్వహించారు. తిరుమలగిరి రైతుబంధు కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తమ రెడ్డి మాట్లాడుతూ అన్ని పథకాలకు అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. ప్రజల తరపున అధికారులను నిలదీస్తూ. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఇంటిని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వారు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వార్డు ప్రజల తరపున వివిధ పార్టీల నాయకులు, లబ్ది దారులు అధిక సంఖ్యలో పాల్గొని అధికారులను నిలదీశారు.

విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేయాలి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రిజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేసి, నిధులు, సబ్సిడీలు ఆర్టీసీకి ఇవ్వాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ డిమాండ్ చేశారు. టీఎస్ఆర్‌టీసీ స్టాఫ్అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ), స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక డిపోలో కార్మికులు డిమాండ్ బ్యాడ్జెస్ ధరించి విధులకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్టీసీ లను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు గ్యారెంటీ చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. అందుకోసం విద్యుత్ బస్ లను ప్రవేశ పెట్టిందని మండిపడ్డారు. తక్షణమే ఈ విద్యుత్ బస్ ల కోసం తయారు చేసిన స్కీం లను సవరించాలన్నారు. ఆర్టీసీ లకే నిధులు, సబ్సిడీ లు ఇచ్చి విద్యుత్ బస్‌లు ఆర్టీసీ కొని నిర్వహించేలా మార్పులు చేయాలని కోరారు. బ్యాడ్జ్ ధరించి విధులకు హాజరు కావాలని రెండు సంఘాలు ఇచ్చిన పిలుపును డిపోలో అత్యంత జయప్రదంగా అమలు చేసిన రెండు యూనియన్‌ల కమిటీల నాయకులు, కార్యకర్తలు, కార్మికులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నేడు కూడా బ్యాడ్జెస్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య,యస్.డబ్ల్యూ. యు. డిపో కార్యదర్శి డి. రవి కుమార్, నాయకులు శ్రీకంఠం, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య,యాదగిరి, ప్రకాష్, ప్రవీణ్, ఉప్పలమ్మ, లోకేశ్వరి, రజిత, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

- పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల
- సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్



నవతెలంగాణ-సూర్యాపేట

నాణ్యమైన వస్తు సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక భూమిరెడ్డి హాస్పటల్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్‌నువారు ప్రారంభించి మాట్లాడారు. పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా సూర్యాపేటలో వర్తక వ్యాపారాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని చెప్పారు.నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్‌లో లభించే వస్తు సేవలను వినియోగించు కోవాలని కోరారు. గణేష్ ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రైటర్ ఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ తమ ఎంటర్ ప్రైజెస్ నందు అన్ని కంపెనీల ఎలక్ట్రికల్స్, పెయింట్స్, సానిటరీ వస్తువులు లభిస్తాయని తెలిపారు. తమ షాప్ నందు తక్కువ ధరలలో గ్యారంటీతో కూడిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి తాము అందించే సేవలను వినియోగించు కోవాలని కోరారు. ఇంటికి కావలసిన అన్ని రకాల వస్తువులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు గండూరి కృపాకర్, చల్లా లక్ష్మీకాంత్, కక్కిరేణి చంద్రశేఖర్, ఇమ్మిడి శ్రీనివాస్, చల్లా లక్ష్మీప్రసాద్, చీదేళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో అట్టహాసంగా జర్నలిస్టు క్రీడలు ప్రారంభం

- ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రీడోత్సవాలను శుక్రవారం నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్రతినిత్యం వృత్తిరీత్యా ఒత్తిడిలో మునిగితేలే జర్నలిస్టులకు అడపాదడపా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా ఉల్లాసాన్ని కలిగించి మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు తామంతా సానుకూల ధోరణితో ఉన్నట్లు, త్వరలోనే అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ పట్టణంలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ ,పట్టణ అధ్యక్షుడు గుమ్ము ల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జర్నలిస్టులంతా ఐకమత్యంగా ఉండి ఇంటి స్థలాలు సాధించుకోవాలని అందుకు తమంత సం పూర్ణమైన సహకారం అందిస్తామని ప్రకటించారు. అదే సందర్భంలో నల్లగొండలో ప్రెస్ క్లబ్ కోసం ఇప్పటికే మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తాత్కాలిక భవనం సమకూర్చడం జరిగిందని, అతి త్వరలో శాశ్వత భవనం కూడా నల్లగొండ ప్రెస్ క్లబ్ సమకూర్చేందుకు తమవంతు ప్రయత్నం కొనసాగిస్తామన్నారు. అంతకుముందు నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదే రమేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలోనే జర్నలిస్టుల కు హామీ ఇచ్చినందున నల్లగొండ ప్రెస్ క్లబ్ శాశ్వత భవ నంతో పాటు జర్నలిస్టులకు ఇంటి స్థలాల విష యంలో సాధ్య మైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కుంభం నర్సిరెడ్డి, నల్ల గొండ జిల్లా జర్నలిస్ట్ యూని యన్ అధ్యక్షుడు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు ఫహీమొద్దీన్, మహిళా ప్రతినిధి మేకల వరుణమ్మ, నల్లగొండ ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపల్లి రవికు మార్, క్రీడల కన్వీనర్ మధు, ఎల క్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంక టరెడ్డి, సల్వాది జానయ్య, వీడి యో జర్నలిస్ట్ అసోసియేషన్ అ ధ్యక్ష, కార్య దర్శులు అల్లి మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాయకు లు కుశలవాచారి, సలీం, మధు, వినోద్, జానీ, కత్తుల యాదగిరి, కత్తుల హరి, సలీం, మధు, వినోద్,పెద్దగోని మధు,ఓ మధు, ముచ్చర్ల విజయ్ శీను, కారింగు, వెంకన్న, ఆకాష్, సందీప్,భాస్కర్, జానీ బాయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

ఫిబ్రవరి 6, 7న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో బీసీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా జాతీయ సెమినార్లు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్ కుమార్, శరత్ యాదవ్, వట్టెం మధు, మహేష్,ఎలేష, రాజు గౌడ్, భాస్కర్, చంటి ముదిరాజ్, విజయ్ కుమార్, వినయ్ పాల్గొన్నారు.

జాతీయ బాలికల దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ బాలల దినోత్సవం నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో, ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఫ్రెండ్స్ అధ్యక్షులు పూల నాగయ్య అధ్యక్షత వహించారు. ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్, కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాలిక సంరక్షణ పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమంతా రెడ్డి, పేరపు రాములు, పరిగె రాములు, సీనియర్ లెక్చరర్ వై రవీందర్, వీ అంతయ్య, పరశు రాములు, రాము, జితేందర్ రెడ్డి, అబ్బాస్, శ్రీశైలం ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న వివిధ సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ఎంపిక చేసేందుకుగాను శుక్రవారం స్థానిక 48వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజా పాలనలో ఎవరు ఏ పథకానికి దరఖాస్తు చేసుకున్నారో వారి పేర్లను మాత్రమే వార్డు సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారని తెలిపారు. అధికారులు చదివి వినిపించిన జాబితాలో పేర్లు లేని వారు ఏ సంక్షేమ పథకాలకు అర్హులవుతారో గుర్తించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి నాగరాజు, బొమ్మిడి అశోక్, షేక్ మీరా, ఆర్పి మంత్రాల పద్మ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలి

- డీఈఓ అశోక్



నవతెలంగాణ-అర్వపల్లి

మార్చిలో జరగనున్న పదవ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని డీఈఓ అశోక్ సూచించారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వతరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా బోధించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తుండగా కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల రికార్డులు పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆటలాడుతుండగా కాసేపు కూర్చొని తిలకించారు. ఈ సందర్భంగా కుర్చీలాటలో గెలుపొందిన చిన్నారులకు స్వయంగా నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్ ,చంద్రారెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

గిరిజన గురుకులాల ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లా గిరిజన గురుకులాల్లో అక్రమ ఉద్యోగుల పై జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన గురుకులాల ఆర్‌సీఓ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దొడ్డి కోమరయ్య భవనంలో నిర్వహించిన ఆ సంఘం నల్లగొండ డివిజన్ కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా గిరిజన గురుకులాల్లో ఇటీవల కాలంలో జరిగిన అక్రమ ఉద్యోగుల నియామకలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.పది రోజు క్రితం దామరచర్ల మండలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల్లో ల్యాబ్ అసిస్టెంట్ ఎలాటి ఆదేశాలు లేకుండా జాబ్ ఎక్కిన దాని గురించి పత్రికల్లో వచ్చిన అధికారులు మందలించి విధుల్లోకి రావద్దని చెప్పినా కూడా లెక్కచేయడంలేదన్నారు. 10 రోజుల క్రితం విధుల నుండి తొలగించిన వారి భర్తతో మరో గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తో కలసి కనీసం కలెక్టర్ ఆదేశాలు లేకుండా శుక్రవారం ఇలాంటి ఆర్డర్ కాపీ ఇవ్వకుండా ఫోన్లో ప్రిన్సిపాల్ జాయిన్ చేసుకోండి అని చెప్పడం జరిగిందన్నారు.జిల్లాలో ప్రస్తుతం వున్న గిరిజన గురుకులాల ఆర్ సి ఓ వచ్చిన తర్వాత నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. అవంతిపురం గురుకుల బాలుర పాఠశాలలో మరొక పోస్టును ఇలా అడ్డగోలుగా అక్రమ ఉద్యోగాలు పెడుతున్న గిరిజన గురుకుల ఉన్నత స్థాయి అధికారులపై ,నల్గొండ జిల్లా గిరిజన గురుగులాల ఆర్‌సీఓపై సమగ్ర విచారణ జరిపించి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పునుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు కిరణ్ నవదీప్, స్పందన సిరి మున్నా సాయి తదితరులు పాల్గొన్నారు.



BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 463 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited
Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager
.. Disputant

AND

K.Dinesh Kumar & others
...Opponents.

To.
02. Ms.Guntaka Nagalatha, W/o. G.Sri Hari, Age:56 Years, Occ: Prohibition & Exicse Inspector, Prohibition&Exicse Station, Ramannapet, Yadadri Bhuvanagiri District. R/o. New House,Gudibanda X road, Golden City, Kodad town of Suryapet Dist.

Whereas the above named disputant filed the above dispute for Rs.8,44,387-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar /Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 19-02-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator Nalgonda. District Registrar Office Muncipal Complex, Nalgonda. Telangana State.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో సూర్యాపేట నందు
I.A.NO. 199 of 2024
IN
O.S.NO. 08 OF 2024

మధ్యన :
వి.యల్.బి. కేసరి (వెలమకన్ని లక్ష్మి బ్రహ్మానంద కేసరి),
..... పిటిషనర్/వాది

మరియు

శెనగాని రాంబాబు మరియు ఇతరులు,
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
బయ్యా లక్ష్మి బాయ్, భర్త, లింగయ్య, వయస్సు, 46సం.లు, వృత్తి గృహిణి, నివాసం. రాఘవాపురం గ్రామము, మోతె మండలము, సూర్యాపేట జిల్లా.(ప్రతివాది నెం. 8)

నోటీసు

పైన తెలిపిన వాది మీపై వేసిన పిటిషన్ I.A.NO. 199 of 2024 **తేది. 04-03-2025**న కోర్టులో వాయిదా కలదు. ఇట్టి పిటిషన్ నోటీసులు మీకు పలుమార్లు వంపినను ఉద్దేశపూర్వకంగా తామీలు కాకుండా చేయుచున్నందున ఇట్టి ప్రకటన ఇవ్వనైనది.

కావున మీరు తేది. 04-03-2025 న ఉదయం.10-30గం.లు తదుపరి పై కోర్టు నందు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కాని ఎడల పిటిషన్ ను ఏకపక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
మేడిగ ఈశ్వర్ కుమార్,
అడ్వకేట్స్ - సూర్యాపేట,
సెల్ 9848198660

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో సూర్యాపేట నందు
I.A.NO. 198 of 2024
IN
O.S.NO. 08 OF 2024

మధ్యన :
వి.యల్.బి. కేసరి (వెలమకన్ని లక్ష్మి బ్రహ్మానంద కేసరి).
...... పిటిషనర్/వాది

మరియు

శెనగాని రాంబాబు మరియు ఇతరులు,
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు
బయ్యా లక్ష్మి బాయ్, భర్త, లింగయ్య వయస్సు 46సం.లు, వృత్తి గృహిణి, నివాసం. రాఘవాపురం గ్రామము, మోతె మండలము, సూర్యాపేట జిల్లా.(ప్రతివాది నెం.8)

నోటీసు

పైన తెలిపిన వాది మీ పై వేసిన పిటిషన్ I.A.NO. 198 of 2024 **తేది.04-03-2025** న కోర్టులో వాయిదా కలదు. ఇట్టి పిటిషన్ నోటీసులు మీకు పలుమార్లు పంపినను ఉద్దేశపూర్వకంగా తామీలు కాకుండా చేయుచున్నందున ఇట్టి ప్రకటన ఇవ్వనైనది.

కావున మీరు తేది. 04-03-2025 న ఉదయం 10-30గం.లు తదుపరి పై కోర్టు నందు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కాని ఎడల పిటిషన్ ను ఏకపక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
మేడిగ ఈశ్వర్ కుమార్,
అడ్వకేట్స్ - సూర్యాపేట,
సెల్ 9848198660

మహారాజ శ్రీ 1st Addl. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గారు మిర్యాలగూడ.
ఓ.ఎస్. నెం. 150 / 2022

మధ్య..
దారా సైదులు ...వాది

మరియు

పెరుమాళ్ళ అంజయ్య ...ప్రతివాది.

నోటీసు

టు
పెరుమాళ్ళ అంజయ్య తండ్రి తిరుపతయ్య, వయస్సు : 55 సం॥లు, వృత్తి : పంచాయతీ సెక్రటరీ, అడ్రసు : ఎంపిడిఓ ఆఫీస్ Parasaigudem, Jaji Reddy gudem (m), suryapeta (dist), ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వాది నీపై రూపాయలు : 2,86,400/- వసూలు కొరకు దావా వేసివున్నారు. సదరు పైన పేర్కొనబడిన కోర్టువారు ఎదుట తేది : 3-2-25 ఉదయం : 10-30 గంటలకు నీవు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలయును. లేని ఎడల నీ పరోక్షమున తీర్మానం కావించబడును.

ఈ నోటీసు కోర్టు వారి అనుమతితో ప్రచురించనైనది.

ఇట్లు
CH.V.D. PRASAD,
BALLB,
వాది తరుపున న్యాయవాది,
మిర్యాలగూడ.
సెల్ : 9505916549

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ కొండగూడూరు రజిత, భర్త: సోమయ్య చారి, నివాసం: దాచారం గ్రామం, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా గారు ఈ దిగువ షెడ్యూల్ లో చూపించబడినటువంటి స్థిరాస్తికి యజమాని అనియు మరియు అట్టి ఆస్తిని రిజిస్టర్ దాన పరిష్కార దస్తావేజు నం. 5820/2024, తేదీ: 19.12.2024, హుజూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ద్వారా తన భర్త అయిన కొండగూడూరు సోమాచారి, తండ్రి: కోటచారి గారి వద్ద నుండి పొందియున్నారనియు తెలియజేయుచున్నారు.

సదరు ఆస్తి దస్తావేజు అనగా రిజిస్టర్ దాన పరిష్కార దస్తావేజు నం. 5820/2024, తేదీ: 19.12.2024, తేదీ: 30. 12. 2024 నాడు నా క్లయింట్ అయిన శ్రీమతి కొండగూడూరు రజిత మరియు వారి భర్త శ్రీ సోమాచారి గార్లు వారి ఇంటి నుండి నేరేడుచర్ల కు ప్రయాణించుచుండగా పోయినదనియు మరియు ఎంత వెతికినను దొరకలేదనియు తెలియజేయుచున్నారు మరియు ఇట్టి ఆస్తిని నా క్లైయింట్ ఎవ్వరి ప్రైవేట్ వ్యక్తుల వద్ద తనఖా రూపకంగ గాని మరియేతర రకముగా గాని పెట్టియుండలేదనియు మరియు ఇట్టి ఆస్తిపై నా క్లయింటుకు తప్ప మరియేతరులకు ఎటువంటి హక్కులు లేవనియు తెలియజేయుచున్నారు.

కావున సదరు రిజిస్టర్ దాన పరిష్కార దస్తావేజు ఎవ్వరికైనను దొరికినయెడల నా క్లయింట్ అడ్రస్ కు గానీ, ఈ దిగువ తెలుపబడిన అడ్రస్ కు గానీ తెలియపరచగలరు మరియు అట్టి దస్తావేజు ఎవ్వరి వద్ద ఉన్నను వారికి ఆస్తి పై ఎటువంటి హక్కులు సంక్రమించ జాలవు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది మరియు ఇట్టి విషయమై ఎవరికైనాను ఎటువంటి అభ్యంతరములు వున్నయెడల ఈ ప్రకటన వెలువడిన 3 రోజుల లోపు తగు ఆధారాలతో తెలియజేయగలరు మరియు గడువు తీరిన తర్వాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు

నల్లగొండ జిల్లా రిజిస్ట్రారు గారి అజమాయిషీకి లోనైయున్న సూర్యాపేట రెవిన్యూ జిల్లా శ్రీ హుజూర్ నగర్ సబ్ రిజిస్ట్రారు గారి కార్యాలయాధికారి పరిధిలో చేరియున్న నేరేడుచర్ల మండలం మరియు మండల ప్రజాపరిషత్ దాచారం గ్రామపంచాయతీ మరియు గ్రామరెవిన్యూ హద్దుల్లో యుండి యున్న స్థిరాస్తి ఆర్.సి.సి, కప్పుతో కూడి మరియు తత్సంబంధపడి యున్న ఖాళీస్థలంతో కూడిన ఇల్లు, గ్రామకంఠంలో యుండి గ్రామపంచాయతీ వారి ఇంటి నెంబర్ . 1-224/2, ఇంటి అసెస్మెంట్ నెంబర్ . 1002, దాఖలాగా గిఫ్ట్ విస్తీర్ణం : 155 చ. గ, అక్షరాల నూట యాభై అయిదు చదరపు గజములు, (130. చ. మీ)

హద్దులు:
ఉత్తరం : మండడి ముత్యంరెడ్డి గారి ఇల్లు,
దక్షిణం : గ్రామపంచాయతీ వారి సి.సి. రోడ్డు,
తూర్పు : కొండగూడూరు రవీంద్రాచారి గారి ఖాళీ స్థలం,
పడమర : కొండగూడూరు లక్ష్మణ చారి గారి ఇల్లు

ఐ. మంజునాథ్,
అడ్వకేట్
ఇంటి నెంబర్. 9-19/3,
గణేష్ నగర్, మిర్యాలగూడ,
సెల్: 8008688118.

తేదీ : 24.01.2025
మిర్యాలగూడ

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 464 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited
Br.Miryalaguda, Represented by its Foreman / Branch Manager
.. Disputant

AND

P.Shankar Reddy & others
...Opponents.

To,
01. Mr.Pasham Shanker Reddy, S/o.Damodar Reddy, Age: 44 Years,Occ:Prop:Geethe Enterprises and Fancy General Stores, Beside Municipal Office Cheruvu Bazar and Property Holder,Kodad.R/o. H.No. Srimannarayana Colony, Kodad Town and Mandal of Suryapet Dist.
02.Mr.Chedella Hanumatharao, S/o.Ch Satyanarayana, Age:44 Years, Occ:Real Estate and Property Holder, R/o. H.No.12-1/1/10/4/A, Srimannarayana Colony,Kodad town and mandal of Suryapet Dist.
03.Mr.Gajavelli Sujan Kumar S/o Venkateswarlu, Age;42 years, Occ:Paddy Canvassing, Nereducherla,R/o H.No.12-95, Rampuram Road, near Airtel Tower, Nereducherla townand mandal of Suryapet Distric
05.Ms.Mateti Sai Deepika W/o Venkata Narayana Sharma, Age:36 years,Occ:Prop:M/s.Sai Sharavana Super Market, Main Road, Kodad, R/o H.No.1-21/G, Voruganti Appaiah Veedhi, Kodad town and mandal of Suryapet Dist.
06. Mr.Pinnapureddy Venkat Reddy S/o Linga Reddy, Age:31 years, Occ:AEE O/o DEE, MB Grid, sub-Division,Miryalaguda R/o. Agree Gold Venture of Miryalaguda (Town) Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.19,40,481-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 19-02-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

"By order of the Dy.Registrar of Chits/Arbitrator"

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator Nalgonda. District Registrar Office Muncipal Complex, Nalgonda.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

చెరువుగట్టు బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండల పరిధిలోని.చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3 నుండి 9 వరకు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కరపత్రాలు, పోస్టర్ లను ఆవిష్కరించారు. ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారుల ను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ భాస్కర్ , చెర్వుగట్టు , ఎల్లారెడ్డి గూడెం గ్రామస్థులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చిన కాంగ్రెస్ : ఎంపీ



నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు వారు హాజరై మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందుతాయన్నారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, అంతటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన గ్రామసభలు..

- జాబితాల కోసం అధికారుల కసరత్తు
- పాత రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం
- నల్లగొండలో సాగుకు యోగ్యం కానీ 12వేలా40 ఎకరాల పై వేటు
- పార్ట్ ఎక్స్టెండ్ తొలగింపు అవకాశం లేక రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యథాతథం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచిఅమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారాయి.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ సూర్యాపేట భువనగిరి యాదాద్రి జిల్లాలలో 19 మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, చిట్యాల, దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీ సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ ,హుజూర్ నగర్ నేరేడుచర్ల ,తిరుమలగిరి మున్సిపాలిటీ లు ఉన్నాయి. భువనగిరి యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి చౌటుప్పల్, పోచంపల్లి మోత్కూర్, ఆలేరు, తిరుమలగిరి మున్సిపాలిటీ లు వార్డుల వారిగా గ్రామసభలు జరిగాయి..ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలో ఇందులో నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 844, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 4 75 గ్రామపంచాయతీ,లు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయతీలో లు గ్రామ సభలు నిర్వహించారు

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికం గా గ్రామ సభల ద్వారా అధికారులు వెల్లడించిన జాబితా కంటే తమ పేరు రాలేదంటూ నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నా



లబ్ధిదారుల సంఖ్య వేల సంఖ్యలో ఉంది.శుక్రవారం నల్లగొండ జిల్లాలో ప్రజా పాలన గ్రామసభలలో ఆయా పథకాల కింద కొత్తగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

1. రైతు భరోసా- 543
2. రేషన్ కార్డులు- 13,610
3. ఇందిరమ్మ ఇండ్లు- 13,910
4. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- 14641 నీకోసం చూస్తున్నాం

దరఖాస్తులు వచ్చాయి.

గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రజా పాలన లో నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులు మొత్తం 1,17,644 మంది. దరఖాస్తు చేసుకున్నారు.(1) రైతు భరోసా- 844

(2) రేషన్ కార్డులు- 53,844
(3) ఇందిరమ్మ ఇండ్లు- 47,471
(4) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- 15,485

జాబితాల కోసం అధికారుల కసరత్తు ..

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అమలు చేస్తున్న పథకాల జాబితాను సంసిద్ధం చేయడానికి అధికారులు కసురత్తులు మొదలుపెట్టారు. ఇందిరమ్మ రైతు భరోసా రైతులకు చెల్లించడానికి 16 నుంచి 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు గ్రామ సభల్లో చదివిన జాబితాను తుది మెరుగులు దిద్ది ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు . ఇందిరమ్మ ఇళ్ల జాబితా గ్రామ సభల్లో వెల్లడించినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇళ్ళను నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతానికి ఇంటి జాగా ఉన్నవారికి ఇల్లు కట్టిస్తామని చెప్తున్నప్పటికీ ఇంకాతుది జాబితా సిద్ధం కాలేదని అధికారులు పేర్కొంటున్నారు.

పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా లబ్ధిదారుల వివరాలు ఇంకా ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభం కాకపోయినప్పటికీ పాత రేషన్ కార్డులలో నూతనంగా పేర్ల నమోదు ప్రక్రియ తాసిల్దార్ కార్యాలయంలో ప్రారంభమైంది. పాత రేషన్ కార్డులో ఇప్పటివరకు లేని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.

నల్లగొండలో. సాగుకు యోగ్యం కానీ 12వేల,40 ఎకరాల పై వేటు


ప్రభుత్వం వ్యవసాయ సాగుభూమి కి ఏడాదికి 12 వేల రూపాయలు చెల్లించడానికి రైతు భరోసా పథకం అమలు కోసం సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను సేకరించిన క్రమంలో నల్లగొండ జిల్లాలో వ్యవసాయానికి12 లక్షల 33 వేల ఎకరాలు. ఉండగా అందులో 12వేల,40 ఎకరాలు సాగుకు యోగ్యం కానిదిగా గుర్తించినట్లు. జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్. పేర్కొన్నారు.

రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యధాతథం..

గత ప్రభుత్వం రైతుల భూములకు రైతుబంధు పేరుతో ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున జాబితాను ప్రస్తుత అధికారులు ఈనెల 16 నుంచి 20 వరకు సర్వే నిర్వహించినప్పటికీ. సర్వేలో రైసుమిల్లులు కోళ్ల ఫారాలు, కంకర బిల్లులు ఉన్న భూములను గుర్తించినప్పటికీ పార్ట్ ఎక్స్టెండ్ తొలగింపు అవకాశం.. లేక.రైస్ మిల్లులు, కోళ్ల ఫారాల భూములు యధాతథం. గా ఆన్లైన్ చేశారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



జిల్లా విద్యాశాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో నిషేధిత డ్రగ్స్ మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పట్టణంలోని జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ కార్యాలయంలో విద్యార్థుల ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. జిల్లాలోని మొత్తం 7 డివిజన్ విభజన భాగాల్లో ఒక్కో డివిజన్ నుంచి ఫస్ట్ సెకండ్ లో మొత్తం 10 పాఠశాలల నుండి 42 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాస పోటీల్లో పాల్గొని జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచారు. వ్యాసరచన పోటీల్లో మహియా నిషాద్ జిల్లాస్థాయిలో ద్వితీయ ప్రతిభ కనబరచగా, పాటల పోటీల్లో ఆర్. అలేఖ్య జిల్లా ద్వితీయ ప్రతిభ కనబరచాగా పాఠశాల నుండి మొత్తం నలుగురు విద్యార్థులు జిల్లాస్థాయిలో పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్, పాఠశాల గైడ్ టీచర్ కొలిశెట్టి శ్రీధర్లు తెలిపారు. నిషేధిత డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యతిరేకత పైన జిల్లా స్యిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26వ తేదీన జిల్లా పేరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులు ప్రతిభ ప్రశంస పత్రాలు అందుకోనున్నట్లు వారు తెలిపారు.


ప్రతిపక్షాల దళారి మాటలను నమొద్దు

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం, నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజా పాలన,గ్రామసభల్లో ప్రతిపక్ష నేతలు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని, వారి దళారి మాటలు నమ్మవద్దు అని కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వార్డు సభలు ముగింపు సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు సభలకు వచ్చిన ప్రతిపక్షాల పార్టీ సభ్యులు అల్లరి చేయడానికి, భగ్నం చేయడానికి వచ్చారన్నారు. అలాంటి వాళ్లకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో హామీ ఇచ్చిన మేరకు 2 లక్షల రుణమాఫీ చేయడం, ఉచిత మహిళలకు బస్సు ప్రయాణం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క గ్యారెంటీని అమలు చేసుకుంటూ వెళ్తుంటే ప్రతిపక్షాలకు అభివృద్ధిని చూసి తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. అర్హుల జాబితాలో రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండపారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశ్,రామ్మూర్తి,భూతరాజు వేణు,ముజ్జు,పున్న ధర్మేందేర్, ఐతరాజు మల్లేశ్, బీమనపల్లి శేఖర్,సంకోజు బ్రాహ్మం, భూతరాజు దశరథ, గండూరి జనార్దన్,కల్లెట్ల మారయ్య, ఖాళీశ్, జావిద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పహారాలో గ్రామసభలే ప్రజాపాలనా ?

- కర్రె వెంకటయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలు పోలీస్ ప్రహారాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జరుగుతున్నాయని ఇదే కాంగ్రెస్ ప్రజా పాలనా ? అని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట అధ్యక్షులు కర్రె వెంకటయ్య పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి నిలదీశారు. బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడు రోజుల నుండి గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రజాపాలన పేరిట నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలు ఎందు కోసమని ప్రశ్నించారు. గత సంవత్సర కాలం నుంచి ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను తీసుకున్న అధికారులు వాటిలో ఏవరు నిరుపేదలో సమాచారం ఉందని, ఆ దరఖాస్తుల ఆధారంగా అర్హులను నియమించాలన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు పల్లీలు, పుట్నాలు కట్టడానికి ఉపయోగించారన్నారు. అసలు గ్రామ సభలు ప్రజల కోసమా, పోలీసుల కోసమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి రాజ్యాంగంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని, పోలీసుల నడుమ ప్రజలు స్వేచ్ఛగా అధికారులను అడగకుండా గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తుంటే కాంగ్రెస్ నాయకులు పారిపోతున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్, కొన్యాల నర్సింహరెడ్డి, వాసం రమేష్, కర్రె శేఖర్, శ్రీధర్, రాజు, కార్తీక్ తదితరులున్నారు.

పార్టీ నుంచి బహిష్కరించే హక్కు వారికెక్కడిది

- బీఆర్ఎస్ బహిష్కృత పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

తనను బీఆర్ఎస్ సభ్యత్వం నుండి, పార్టీ పట్టణ అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో ప్రకటించడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ బహిష్కృత పట్టణ అధ్యక్షుడు యల్లపు రెడ్డి సైదిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను పార్టీ నుంచి బహిష్కరించే హక్కు వారికి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే గ్రామ, పట్టణ సాయి కార్యకర్తల బాగోగులు మాట్లాడటానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏనాడు సమయమియలేదన్నారు. చిరుమర్తి వ్యవహార శైలి తోనే నాడు పార్టీలోనే వ్యతిరేక వర్గం ఏర్పడిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ఓట్లు వచ్చాయంటే కార్యకర్తల, నాయకుల శ్రమతోనే అని పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గానికి నాయకత్వం లేక నాయకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎవరెన్ని రకాలుగా అవమానించిన భవిష్యత్తులో పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు చెరుకు వెంకటాద్రి, యాతాకుల సోమయ్య, గిద్దె అంజయ్య, వంటపాక కరుణాకర్, జిల్లా కళ్యాణ్, పోగుల శ్రీరాములు, బోర్డు వెంకన్న, ప్రవీణ్ కుమార్, మండల సతీష్ పాల్గొన్నారు.

సాగర్ లో ముగిసిన పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కళాలల క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిసాయి. సూర్యాపేట జిల్లా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ క్రీడలలో ఓవర్ ఆల్ ఛాంపియన్షిప్ ని సాధించారు. ఈ క్రీడా పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఏడు ప్రభుత్వ ,ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, కోకో ,వాలీబాల్ ,టేబుల్ టెన్నిస్ ,రన్నింగ్, చెస్ ,బాడ్మింటన్, షాట్ పుట్, జావలియన్ త్రో మొదలగు క్రీడా పోటీలలో సూర్యాపేట జిల్లా ఓవర్ ఆల్ ఛాంపినగా నిలిచింది. కాగా నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కోకోలో మొదటి బహుమతిని, వాలీబాల్ లో రెండవ బహుమతిని దక్కించుకున్నారు.. గెలుపొందిన విజేతలకు నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, ప్రముఖ కాంట్రాక్టర్ తిరుమల కొండ నవీన్ కుమార్లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య, కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్, నిరంజన్, పిడి వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ హత్య దుర్మార్గం

నవతెలంగాణ-కేతపల్లి

శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి మల్లయ్య ను హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకట నర్సయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్లయ్య రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ప్రత్యర్థులు హత్య చేయడం జరిగిందన్నారు. ఈ హత్యకు కారణమైన వాళ్లను జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా శిక్షించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ జటంగి మల్లయ్య జతంగి సైదులు ఉన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలి

ఏవో పురుషోత్తం

నవతెలంగాణ-కేతపల్లి

కొత్తగాను పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి ఇప్పటివరకు రైతుభరోసా పథకం ద్వారా లబ్ది పొందని రైతులు దరఖాస్తులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈనెల 30వ తేదీ లోపు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు రైతుభరోసా లబ్ది పొందుతున్న రైతులు మరల వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. పాసుబుక్ జిరాక్స్ కాపీ,ఆధార కార్డు జిరాక్స్ కాపీ , బ్యాంకు అకౌంట్ కాపీ ఇవ్వాలి అని పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన ఇమడపాక వెంకన్న కుమార్తె ఇమడపాక సింధు శ్రీ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల మాజీ యం.పి.టి.సి పుట్ట సరిత సత్యనారాయణ, ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, నాయకులు ఎస్.కె సలీం, జిల్లా బాబు, కొత్తపల్లి ఎల్లయ్య, పంది నాగయ్య, పంది కృష్ణ, దొర్నల వెంకన్న, గంట రమేష్ ఇమడపాక కిషోర్, ఇమడపాక పరుషరాములు, ఇమ్మటి నాగయ్య, మంగినేపల్లి శివ, పంది ఏడుకొండలు, మాగి వెంకయ్య, ఇమడపాక ఎల్లయ్య, కొత్తపల్లి సతీష్ పాల్గొన్నారు.

వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలు వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభను ఉద్దేశించి మాట్లాడారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన వారే కాకుండా మిగిలిన వారు కూడా తిరిగి కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలను పర్యవేక్షించిన తర్వాత వారికి కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్స్ గర్షకోటి సైదులు, యాసారపు లక్ష్మి-వెంకన్న, గాజుల సుకన్య , పోతుల సునిత -రవీంధర్ , బానోతు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న , కొండ శంకర్, యాసారపు శ్రీను పాల్గొన్నారు.

సాయమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని నకిరేకల్ పట్టణంలోని వడ్డెర బస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు వరికుప్పల ముత్తయ్య తల్లి వరికుప్పల సాయమ్మ దశదినకర్మ జరిగింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాముర్తి, మల్లేష్, ముత్యాలు, కృష్ణ, ప్రభు, ప్రవీణ్, విజయ్, మహేష్, బుష్, సతీష్, , సాగర్, చనగోని రాజశేఖర్, పందిరి సతీష్, యాదగిరి పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాస-చిట్యాల

మండలంలోని ఊరుమడ్ల గ్రామానికి చెందిన సోమన బోయిన నగేష్ బెట్టింగ్ యాప్‌లో మోసపోయి ఆర్థికంగా చితికి పోవడం తో నగేష్ ఇటీవల సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనసభ మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అర్హత కలిగినటువంటి పేద ప్రజలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడారు. ప్రజలు ఎవరు కూడా ప్రభుత్వ పథకాల విషయంలో అధైర్య పడవద్దని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, వంటి పథకాలను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉద్యోగాల నోటిఫికేషన్, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని మరో నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం గ్రామాలలో గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి అర్హులైనటువంటి ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో దేవరకొండ నియోజకవర్గంలోని ఉన్నటువంటి పేదలందరికీ 15వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని. దేవరకొండ ప్రభుత్వాసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని, కొండమల్లేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సహితం అభివృద్ధి చేస్తామని అన్నారు. వీలైనంత త్వరలో నక్కలగండి డిండి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేసి దేవరకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, స్పెషల్ అధికరి విజయేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో బాల్రాజ్ రెడ్డి, ఎమ్మె సిరాజ్ ఖాన్, పిఎసిఎస్‌చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కేసాని లింగారెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్, ఆర్ ఐ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

ఎటువంటి సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న వలస కార్మికులకు విముక్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఇటికబట్టిలో పనిచేస్తున్న కార్మికులతో పాటు నలుగురు బాల కార్మికులకు సైతం విముక్తి కలిగించిన అధికారులు వారి సొంత ప్రాంతాలకు పంపించారు. వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న ఒడిస్సా కు చెందిన కార్మికుల పిల్లలు నలుగురు ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నట్లు వీడియో ద్వారా అందిన ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డిఎస్పి రాజశేఖర్ రాజు ఇతర అధికారులు శుక్రవారం బట్టీలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఇటుక బట్టీలకు నాలా, ఎన్వోసీ తదితర అనుమతులు లేకపోవడంతో పాటు కార్మికులకు బాత్రూంలు, కరెంటు సౌకర్యాలు లేవని... పిల్లలకు పాఠశాల సౌకర్యం కూడా లేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కార్మిక శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఇటుక బట్టీల నిర్వాహకుడు రమణ పై గ్రామీణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. విముక్తి కలిగించిన కార్మికులను నల్గొండ లోని శిశు సంరక్షణ శాఖ కార్యాలయానికి అక్కడ నుంచి వారి సొంత ప్రాంతాలకు తరలించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తనిఖీల్లో తాసిల్దార్ హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, రూరల్ ఎస్సై లోకేష్, లేబర్ ఆఫీసర్ శేషారత్నం, ఆపరేషన్ స్మైల్ ఎస్సై శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలను నమ్మవద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రాజకీయాలు జరుగుతూనే ఉంటాయి రాజకీయాలు ప్రజలకు మంచి జరగాలి కానీ తప్పుడు ప్రచారాలు, తప్పుడు విమర్శలు చేసి ప్రజలను గందరగోళపరచొద్దని, విమర్శలను నమ్మవద్దని, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంకి రామన్నపేట లలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎవరికి రేషన్ కార్డులు అవసరం, ఎవరికీ ఇండ్లు లేవు తెలుసుకోవడానికి ఈ గ్రామసభ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని అర్హులు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఏ ఒక్క పేదకు అన్యాయం జరగదు నేను హామీ ఇస్తున్న అర్హత ఉన్న పేదవారికి అన్యాయం జరిగితే నాకు తెలియజేయాలని వారికి న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇల్లు కూడా కేటాయించలేదని ఆయన విమర్శించారు. ఆకలి ఉన్నవారికి రేషన్ కార్డు ఇచ్చి అన్నం పెట్టాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇస్తామని, ప్రతి రేషన్ కార్డుదారునికి స్మార్ట్ కార్డు ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. ఎక్కడ ఎలాంటి పక్షపాతం లేకుండా అఖిలపక్షం వేసుకొని ఇల్లు తిరిగి అర్హులను గుర్తించి పారదర్శకంగా పథకాలను అమలు చేస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లతో పాటు మరో ఎనిమిది వందలు వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సి లాల్ బహదూర్, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, సిపిఐఎం నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, కందుల హనుమంతు, గొరిగే సోములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేర్ రోజా లింగం, ఎండి జమీరోద్దీన్, జిల్లా వెంకటేశం, ఎండి అక్రమ్, మేడి శంకర్, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

రసాబాసగా ముగిసిన గ్రామసభలు

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామ సభలో అర్హుల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేదంటూ గ్రామ ప్రజలు అధికారుల మధ్య వాగ్వానం జరిగింది. దీంతో ప్రజాపాలన గ్రామసభలు తీవ్ర గందరగోళం మధ్య కొనసాగాయి. నాలుగింటిలో ఏ పథకం పేద ప్రజలకు మంజూరు కాలేదని, జాబితాలో తమ పేరు రాలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రజాపాలన గ్రామసభలో సభకు ప్రత్యేక అధికారిగా శ్రీ మాలిని పాల్గొన్నారు. ఎస్సై శ్రీశైలం రావడంతో లొల్లి కాస్త సల్లగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామాంజ రెడ్డి ఎస్సై పాల్గొన్నారు.

రాజాపేట: ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం టైంపాస్ కోసమే మాత్రమేనని ప్రజలకు ఒరిగేదేమీ లేదని, దరఖాస్తు దారుల తప్పుల తడక జాబితా తో కాంగ్రెస్ ప్రభుత్వం రంగు బయటపడుతోందని రాజపేట, పారుపల్లి ,చల్లూరు గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు నాయకులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేసి విమర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, రాజు, గొల్లిన నర్సింలు, మాజీ ఎంపీపీ ఉట్కూరు మాధవి రాములు గౌడ్, చింతల దాస్, బిజెపి నాయకులు కుమ్మరి లక్ష్మణ్ ఎర్రగోకుల వినోద్, బిడిద కృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, బిళ్ళకుదురు రాజు తదితరులు గ్రామసభల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణి ఎంపీవో ఆవుల కిషన్ ఏవో పద్మజ, ఎంఈఓ చందా రమేష్ టీం లీడర్లుగా వ్యవహరించారు.

వలిగొండ రూరల్: మండలంలోని అరూర్, వేములకొండ, వెల్వర్తి, పహిల్వాన్ పురం గ్రామాలలో గ్రామ సభలు ఉద్రిక్తంగా కొనసాగాయి. అధికారులు లబ్ధిదారుల జాబితా చదువుతుండగా జాబితాలలో పేర్లు రానివారు మా పేర్లు ఎందుకు రాలేదని గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడే ఉన్న పోలీసులు కల్పించుకొని గ్రామ ప్రజలను సముదాయించారు. మండలంలోని జాలుకాల్వ, నెమిలకాల్వ, పొద్దటూరు గ్రామాలలో గ్రామ సభలు సజావుగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎపిఓ కేదారీశ్వర్, ఆర్ఐ లు మనోహర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై జర్నలిస్టులు నిరంతర పోరాటం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు నిరంతరం పోరాటం చేస్తున్నారని టీఎస్‌జేఏ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరు యాదగిరి, నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు అల్వాల రవి గొట్టే నాగరాజులు అన్నారు శుక్రవారం పట్టణంలో మూడో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.. ఎటువంటి వేతనాలు లేకుండా నిస్వార్ధంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని కొన్ని పత్రికలలో కొంతమంది జర్నలిస్టుల స్వార్థం వల్ల జర్నలిస్టులకు కొంత చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అటువంటి వారి పట్ల ప్రజాప్రతినిధులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవాధ్యక్షుడు సైదులు నెమ్మది వెంకటి పాల్గొన్నారు.

డప్పులతో దరువేస్తూ కదం తొక్కుదాం

నవతెలంగాణ-కోదాడటౌన్

రిజర్వేషన్‌పై మాట ఇచ్చి తప్పుతున్న పాలకుల గుండెల్లో రీసౌండ్ వచ్చేలా లక్ష డప్పులతో దరువు వేస్తూ కందం తొక్కుదామని మాదిగ జర్నలిస్టుల ఫోరం జాతీయ అధ్యక్షులు దాస్ మాతంగి పిలుపునిచ్చారు. వర్గీకరణ అమలుకు ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతులు విజయవంతానికి ప్రతి మాదిగ జర్నలిస్టు హైదరాబాద్‌కు తరలిరావాలని కోరుతూ శుక్రవారం కోదాడలో ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అధ్యక్షతన నిర్వహించిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వర్గీకరణ అమలు కోసం జరుగుతున్న ఈ సమరంలో లక్షల డప్పులతో అక్షర దండు కదలి వచ్చి ఫిబ్రవరి 7న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై జరుగు సభను విజయవంతం చేయడానికై తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ఎండబ్ల్యూజేయూ రాష్ట్ర కన్వీనర్ అశోక్, ఎంజెఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు రమేష్, జాతీయ నాయకులు అశోక్, నల్గొండ అధ్యక్షులు రవీందర్, బంక వెంకటరత్నం, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రవీందర్, బాబు, మహేష్, సునీల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థినులు తమ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాదికార్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు విద్యా హక్కు చట్టం తో పాటు తమ రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాల గురించి తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్నంలోని జెడ్‌పిహెచ్‌స్ బాలికల పాఠశాలలో సూపర్ అన్న దినోత్సవం శుక్రవారం నిర్వహించారు ఇందులో 70 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు గాను 15 మంది విద్యార్థులు వివిధ స్థాయిల అధికారులు ప్రజాప్రతినిధులుగా విధులు నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. ప్రధానోపాధ్యా యురాలుగా కీర్తన జిల్లా కలెక్టర్‌గ మౌనిక ఎంపీగా త్రిష విద్యాశాఖ మంత్రిగా హెమియా డీఈవోగా నికిత ఎమ్మెల్యేగా ఆశ్రిన్ వెదురు నిర్వహించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రద ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల సాయి లక్ష్మి శైలజ విజయ అపర్ణ కమలమ్మ విజయలక్ష్మి మాధవి అభిలాష కరుణ పిడి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాలకు భారీ సంఖ్యలో దరఖాస్తులు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ఐదు గ్రామాల్లో శుక్రవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు భారీ సంఖ్యలో దరఖాస్తులు అందించారు. మునగాల మండల కేంద్రంలో ఇందిమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ ప నులను పరిగణనలోకి తీసుకోవటం పట్ల పలువురు కూలీలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఉపాధి పనులు తమ కల్పించలేదని ఫీల్డ్ అసిస్టెంట్‌ను నిలదీశారు. దీంతో అర్హత కలిగిన భూమిలేని నిరు పేదలకు కూడా ఆత్మీయ భరోసా దక్కని పరిస్థితి దాపురించిందని కూలీలు ఆరోపిస్తున్నారు. కొక్కిరేణి వెంకట్రాపురం. జగన్నాథపురం, తిమ్మారెడ్డి గూడెం, మునగాలలో ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డుల కోసం భారీ సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దారు వలిగొండ ఆం జనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఎఓ రాజు, ఆర్ఐ నారపరాజు రామారావు, మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నరసింహను పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల గొంతుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటీవద్దవిశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వడేగొని (బొంబాయి) నరసింహను శుక్రవారం మాజీ జెడ్పీటీసీ దూది మెట్ల సత్తయ్య యాదవ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూదిమెట్ల వెంకటేశ్వర్లు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల రాములుమట్టపల్లి నాగరాజు, సల్ల సతీష్, ధోని, ముక్కిరి మహేష్ యాదవ్, బొబ్బలి శ్రీను, జెనిగా ఐలయ్య, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు పులిహోర పంపిణీ

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా పాలకీడు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆసంఘం అధ్యక్షులు యాద ఈశ్వరయ్య మాట్లాడుతూ గత 8 ఏండ్ల నుండి ఉరుసు ఉత్సవాల సందర్భంగా గంధం ఊరేగింపునాడు భక్తులకు పులిహోూర పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, అంకయ్య, సతీషు, ధనయ్య పాల్గొన్నారు.

'ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు'

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించే ప్రక్రియలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో నిర్వహించిన గ్రామసభలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ పాల్గొని నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంపిక కాని లబ్ధిదారుల నుండి కింద దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రజలందరూ గ్రామ సభలో పాల్గొని దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరి అంబేద్కర్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంటే కొంతమంది బీఆర్ఎస్ నాయకులు గ్రామ సభలో ప్రజలను పక్కదోవ పట్టించేలా వ్యవహరించడం సిగ్గుచేటని గత పదేళ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పార్టీ నాయకులు ఈరోజు ప్రజలకు గ్రామ సభల ద్వారా నిజమైన అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించకుండా అడ్డుపడడాన్ని తప్పుబట్టారు. ఇంకోసారి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ప్రయత్నంలో ఇలాగే ఇబ్బందుల గురి చేస్తే ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి కుమారస్వామి, గోపాల్ దాస్ రాజు, తిరుమలేష్, వనగండ్ల సోమయ్య, లక్ష్మయ్య, కందుకూరి కుమార్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు విష్ణు, సంతోష్, బోడ వెంకటేష్, గోపాల్ దాస్ సోమేష్ పాల్గొన్నారు.

వార్డు సభలతో ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలను వార్డు సభలతో మభ్యపెడుతూ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండపునేని కిరణ్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం స్థానిక 14వ వార్డులో జరిగిన వార్డు సమావేశంలో అర్హులకు పతకాలు దక్కలేదంటూ ఆయన బాధితులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో రేషన్ కార్డు కోసం 350 మంది దరఖాస్తులు చేసుకుంటే కేవలం 49 మందికి మాత్రమే మంజూరు చేసినట్లు అధికారులు లిస్ట్ చదివారని మరీ మిగతా వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా 260 మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆ వివరాలు ఏమి కూడా వెల్లడించడం లేదని మండిపడ్డారు. ఇదిగాక కొందరి దరఖాస్తులను ఆన్లైన్ చేయలేదని విమర్శించారు. ఇదే సందర్భంగా ఒక మహిళ తనకు ఎలాంటి ఆధారం లేదని ప్రజాపాలనలో ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే తన పేరు లిస్టు లో రాలేదని ఆమె బోరుమని విలపించింది. ఇంకా అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదంటూ మరికొందరు సమావేశంలో ఉన్న టెబుళ్ల ను కింద పడవేసి ఆగ్రహం వ్యక్తంచేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ సమావేశంలో బాధితులు ఆందోళన నిర్వహించారు. అధికారులు కొద్ది సేపటి తరువాత సమావేశం నుండి వెళ్లిపోయారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

నవతెలంగాణ-చివ్వెంల

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని మొగ్గ యగూడెం, పిల్లలజెగ్గుతండా, సేవాలాల్‌తండా, జగనాతండా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేరు లేని వారు ఆయా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్న తక్షణమే అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలనుకునేవారు మండల కేంద్రంలో ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు అందజేయవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దయాకర్, ఏవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, గ్రీష్మ, పవన్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్‌రావు, నాగు నాయక్, రాంచందర్, అనిల్, శ్రీను, దీపు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పూర్వ వైభవం కోసం ముందుకు రావాలి

నవతెలంగాణ-మద్దిరాల

తెలుగుదేశం పార్టీ అభిమానులు పార్టీ పూర్వ వైభవం కోసం ముందుకు రావాలని ఆ పార్టీ జిల్లా నాయకులు దండెంపల్లి నరేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పొలుమళ్ళలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు. పార్టీ సభ్యత్వం కు విశేష స్పందన లభిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు పాల్వాయి బాలయ్య పార్టీ నాయకులు రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాల

ఆడపిల్లలకు 18 ఏండ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని బాల్య వివాహాలు చేసుకోవద్దని ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో గల అంగన్వాడి కేంద్రం సెంటర్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దాం బ్రతకనిద్దాం ప్రతి ఆడబిడ్డ చదివే లక్ష్యంగా విద్యలో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, శైలజ, జానకి, కవిత, మంజుల, పద్మజ, దాడి అరుణ, అపర్ణ, శోభారాణి, కృష్ణవేణి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో అవయవ దానం పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం అవయవ దానం పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ అవయవ దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతోమందిని కాపాడవచ్చన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం పీవోలు విద్యార్థుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల పిఓలు డాక్టర్ ఆనంద్ డాక్టర్ శేఖర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ సుధాకర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రామచంద్రం అనిత కుమారి ,సత్యనారాయణరెడ్డి ,వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శుమండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పుదిరాజ్ ఆధ్వర్యంలో దావోస్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 1,78,950 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి న,కిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేడి రమేష్,మేడి మనోజ్ ,చింత రఘు, దేశపాక నవీన్, చింత భరత్ ,చిన్న పాక చందు, ఏనుగుతుల శివ,చందు ,సంగేపాక మత్స్యగిరి, మెరుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగూడెం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నారాయణరెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోష్ణ చేతుల మీదుగా శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తపస్ పెద్దవూర మండలం అధ్యక్షులు రేపాల అశోక్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సంఘం తపస్ అని కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశ హితం కోసం, సమాజ హితం కోసం పనిచేస్తున్న సంఘం తపస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు గుర్రం ప్రభాకర్ రెడ్డి, అనుముల మండల అధ్యక్షులు రేణికుంట్ల రాజశేఖర్,పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసరెడ్డి, మండల బాధ్యులు కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయులు రవీందర్, చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, మధు, నాగలక్ష్మి, మంజుల, అరుణ, స్రవంతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని నీమానాయక్ తండా పంచాయతీ లోని బెట్టేల తండా సమీపంలోని సమ్మక్క సారక్క, పొట్టిచేలిమ వద్ద సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బెట్టేలతండా సమీపంలో ఓ మతి స్థిమితం లేని వ్యక్తి గత కొద్దిరోజులుగా తిరుగుతూఉన్నాడు. అతనికి బట్టలు లేకుండా ఉండడంతో గ్రామస్తులు బట్టలు ఇచ్చిన వాటిని చింపివేసి మతి స్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. శుక్రవారం ఉదయం పొట్టి చలమ దగ్గర అడవి ప్రాంతంలో హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ హైవే రోడ్డు పక్కన కొంత దూరంలో ఆహారం లేక చలి తీవ్రత వలన తట్టుకోలేక చనిపోయాడు. అతని మృత దేహాన్ని నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని మార్చురి గదికి తరలించారు.ఎవరైనా ఇతని శవాన్ని గుర్తుపట్టినట్లయితే విషయాన్ని ఎస్సై పెద్దవూర- 8712670198- స్టేషన్ రైటర్ కిషన్ నాయక్ - 9700125494, సీఐ నాగార్జునసాగర్ 8712670153 లకు తెలియజేయాలని కోరారు.

సన్న వరి ధాన్యం బోనస్ జాడేది ?

- డీఆర్డిఏ పిడి అప్పారావు ని నిలదీసిన రైతులు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా సన్న వరి ధాన్యానికి బోనస్ జాడ ఏదీ ? అని డిఆర్ డిఏ పిడి అప్పారావు రైతులు నిలదీశారు. శుక్రవారం మండల పరిధిలోని అలుగునూరులో నిర్వహించిన గ్రామ సభలో రైతులు బోనస్ అధికారంలో వచ్చిన నాటి నుండి సన్న వరి తాజా గారికి బోనస్ ఇస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని విస్మరించారని అన్నారు ధాన్యాన్ని అమ్ముకొని నెల రోజులు దాటినప్పటికీ బోనస్ పడకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే స్పందించిన పిడి జిల్లా సివిల్ సప్లై అధికారి తో చరవాణిలో మాట్లాడి త్వరలోనే బోనస్ రైతుల ఖాతాలో జమ చేపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సద్దుమనిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని తెలిపారు. లబ్ధిదారుల లిస్టులో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పై అనుమానాలు ఉంటే సంప్రదించండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 26 నుండి ప్రారంభించనున్న రైతు భరోసా పథకంపై అనుమానాలు ఉంటే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి జానీమియా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే రైతుబంధు పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు ఈ పథకానికి కొత్తగా దరఖాస్తు చేసుకోనవసరం లేదన్నారు. బ్యాంకు బ్యాంకు వివరాలను మార్చుకోవాలనుకుంటే తమ క్లస్టర్ వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు. 2025 జనవరి 1 తేదీ వరకు కొత్త పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు తమ దరఖాస్తు ఫారం తో పాటు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాల ప్రతులను జతపరిచి వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే విస్తరణాధికాలను సంప్రదించాలన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం

మండలం శోభనాద్రి గూడెం గ్రామంలో నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతోటి 5 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ దేశనేని హైమావతి రామారావు, పంచాయితీ రాజ్ ఏఈ గోపి, మాజీ ఎంపీపీ జాను చౌక్ల నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ జెట్టి నాగిరెడ్డి, నక్కగూడెం గ్రామశాఖ అధ్యక్షులు శంకరాచారి, కిష్టాపురం గోవిందరెడ్డి, మండల యూత్ నాయకులు సురేందర్, మండల సోషల్ మీడియా కార్తీక్, నరసింహ,ప్రభాకర్ రెడ్డి,నరసింహారావు, సూరంశెట్టి హనుమంతరావు, కన్నా హనుమంతరావు, నేరెళ్ల వెంకయ్య బొప్పిడి రమేష్, ఎడవెల్లి కాశయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక గ్రామంలో శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ, వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు పండిట్ వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రిడేషన్ సాధించడంలో పిఆర్టియు సంఘం పాత్ర గొప్పదని, త్వరలోనే పెండింగ్ బిల్లులు పిఆర్సి డిఏ బిల్లుల పైన ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, గడసంతల మధుసూదన్ ,మంద సోమరాజ్, వేణుగోపాల్, బస్వాక రాములు ,మాదాని జోసెఫ్, బూడిద శ్రీనివాస్, కాజా అలీ ,కాంతారావు ,సుదర్శన్, చామల శ్రీధర్, లక్ష్మణ్ ,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

'సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం'

నవతెలంగాణ-రాజాపేట

రైతులకు సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ప్రజా పాలన గ్రామసభ ప్రత్యేక అధికారి ఆవుల కిషన్ రైతులందరూ కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని చెరువులకు నీళ్ల రావాలని గ్రామసభలో గ్రామసభలో తీర్మానం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరు అశోక్ గౌడ్, చలమల్లపల్లి లక్ష్మణ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, నాగపురి పుల్లయ్య, ఎర్రగోకుల వినోద్, రేగు ఎల్లయ్య, చింతల దేవదాసు, దోమల బాల పోచయ్య, అంకతి సుదర్శన్, బిళ్లకుదురు రాజు, కృష్ణ ఇంకా 50 మంది రైతులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ నినాదాలు చేశారు. రాజపేట మండల రైతులు ప్రజల అందరి కోరికే అయిన సాగునీటిని రప్పించాలని, రాజకీయాలు చేయొద్దని కోరారు.

కేరళ మాదిరిగా రేషన్ సరుకులు అందించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఆధ్వర్యంలో రేషన్ షాపులలో కేరళ ప్రభుత్వం ఇస్తున్న మాదిరి పద్నాలుగు రకాల సరుకులు తెలంగాణలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని పంతంగి గ్రామ శాఖ మహిళా కార్యదర్శి రొడ్డ సోని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని ఆమె అన్నారు.అనంతరం సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

- నిరాశ చెందొద్దు.. అర్హులందరికీ అందిస్తాం
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు.ప్రజలు నిరాశ చెందవద్దని,తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు.శుక్రవారం మండల మర్యాల లో స్పెషల్ ఆఫీసర్, శ్రీ మాలిని సమక్షంలో నిర్వహించిన గ్రామసభలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ



ఇండ్లు' వంటి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.అర్హుల జాబితాలో రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాంజు రెడ్డి,ఏఈఓ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రెండవ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోగల రఘునాథపురం గ్రామంలో బీడీ కార్మిక సంఘం సమావేశం శుక్రవారం రచ్చ నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధనకు సంక్షేమ పథకాలు కార్మిక చట్టాలు అమలు కావాలని రాష్ట్రములోని అన్ని జిల్లాలలో ఏఐటిసి అనుబంధంగా 1963లో ఏర్పడిన బీడీ కార్మిక సంఘాలతో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులైన కీర్తిశేషులు కాంగ్రెస్ ఎం సిరాజుద్దీన్ శంకర్రావు కృష్ణమూర్తి అనంతరెడ్డి సామల మల్లేశం మహబూబ్నగర్ ఆరిగాళ్ల ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు కార్మికులను ఐక్యం చేసి పల్లె నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమ పోరాటాలు చేసిన సంఘం ఏఐటిసి బీడీ కార్మిక సంఘం అని ఆయన తెలిపారు. ప్రస్తుతం బీడీ కార్మికుల పైన ఎండువై శాతం డేంజర్ గుర్తులు వేయాలని చేయాలని పిడి తుకానుకకు వీడియో కట్టలు కొనుగోలు అమ్మకాలపై జీఎస్టీ చట్టం రద్దు చేయాలని కనీస వేతనాల జీవో అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఒకే రకమైన వేతనం ఇవ్వాలని నెలకు 26 రోజుల పని కల్పించాలని మంచి చెనికాకులను సరిపడా వేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ఈపీఎఫ్ సంస్థలు వీడియో కార్మికులు రాజీనామా అనంతరం కనీస పెన్షన్ 6000 పెంచాలని కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మిక సంక్షేమ ఆసుపత్రికి నిధులు కేటాయించిన వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి అన్ని రకాల టెస్టులు చికిత్స చేయుటకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికుల ప్రస్తుత ఆర్థిక సహాయం బీడీ స్కాలర్షిప్ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని, బీడీ కార్మికులకు పని చేసిన కూలి డబ్బులను బ్యాంకు ఖాతాలో కాకుండా నేరుగా కంపెనీ ద్వారా కార్మికుల చేతికి అందించాలని, యూఎస్ఏ ఆసుపత్రిని ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి బీడీ కార్మికులకు 216 నుండి 416కు పెంచి ఇవ్వాలని సొంత స్థలం కలిగి ఉన్న బీడీ కార్మికులకు ఇళ్ల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల హార్దిక సహాయంతో హామీ మనకు అందించాలని ఇందిరమ్మ ఇల్లు అరులైన వారికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటిసి రాష్ట్ర రెండవ మహాసభలు జగిత్యాల జిల్లా కోరుట్లలో భారీ బహిరంగ సభ జరిగినందని మహాసభలు జయప్రదం చేయాలని మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సమావేశం అనంతరం మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, బీడీ కార్మికులు ఎలగందుల కల్పన ఆడెపు వనం సక్కుబాయి భాగ్యలక్ష్మి పుష్ప వజ్రమ్మ బొద్దుల కళావతి లావణ్య రేణుక రజిత నవీన పద్మ తదితరులు పాల్గొన్నారు.

నాకు నచ్చిన ధరకు యూరియా బస్తాలు అమ్ముతా మీకెందుకు?

- బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాలకు ఇవ్వకుండా పక్క మండలాలకు ఇస్తున్న పిఏసిఎస్ బ్యాంకు ఉద్యోగి సందీప్
- బస్తాల కోసం రాత్రి 10 గంటల వరకు వేచి ఉన్న రైతులు

నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల పీఏసీఎస్ పరిధిలోని చందుపట్ల బ్యాంక్ లో ఇష్టానుసారంగా యూరియా, పిండి బస్తాలు అమ్ముతున్న బ్యాంకు సిబ్బంది. తమ గ్రామ రైతులకు ఇవ్వాలని రైతులు మొరపెట్టుకున్న ఇవ్వకుండా పక్క మండలాలకు చెందిన వారికి, ఇతర ఇతర గ్రామ వ్యక్తులకు,



గ్రామంలో కొంతమంది ఆధార్ కార్డులో ఉన్న పేరు కాకుండా వాడుకలో ఉన్న పేర్లతో ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు ఆందోళనకు దిగారు. ఒక్క బస్తాను రూ. 350 అమ్మడంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు యూరియా కట్టలు వచ్చే అరగంట ముందే బ్యాంకు వద్ద ట్రాక్టర్లు ఆటోలతో ఉండటం తమను ఆశ్చర్యపరుస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీరు తక్కువ ధరకే కొంటారు.. వాళ్ళు ఎక్కువ డబ్బులు ఇచ్చి తీసుకుపోతారు. మీకు వస్తాయి సీరియల్ పెట్టండి అని ఆధార్ కార్డులు కుప్పగా పెట్టి పక్క వ్యక్తులకు ట్రాక్టర్లు ఆటోలతో బస్తాలు పంపియడంతో రైతులు ఆగ్రహం చేయడంతో బ్యాంకు సిబ్బంది సందీప్ తాళం వేసుకొని వెళ్లిపోయాడు.. రైతులు గొడవ చేయడంతో తిరిగి రాత్రి 9:30 కి బ్యాంక్ తాళం తీసి రిజిస్టర్లు తీసుకొని వెళ్లిపోయాడు. మా ఇష్టం వచ్చినట్టు చేస్తా మీరు చేసేది చేసుకోండి అని దురుసుగా రైతులతో మాట్లాడి వెళ్లిపోయాడు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

ఇటీవల మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కుటుంబ సభ్యులను కోల్పోయి తీవ్ర గాయాలతో బయటపడిన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప లో కృష్ణమూర్తి కొడుకు వెంకన్న ను పరామర్శించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలతో వేసి నివాళు లర్పించారు. వారిని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు.మోత్కూరు మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కారు పోతుల వెంకన్న, అన్నెపు పద్మ, ఎక్స్ అఫిషియో మెంబెర్ ఆనందమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, లెంకల వేణు,మెంత నాగేష్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అరూర్లో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా నెరవేర్చలేదని, ప్రస్తుతం అధికారులను గ్రామాలకు పంపి గ్రామ సభలు నిర్వహించి పబ్బం గడుపుకుంటున్నారని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో వడమటి మమత నరేందర్ రెడ్డి , ఆకుల వెంకన్న, కోడితాల నాగరాజు, ఒరుగంటి స్వామి,మర్రి వెంకటేష్, జక్కిడి శ్రీనివాసరెడ్డి, నాగేష్, శ్రీనివాస్, అజిత్ , జింకల కృష్ణ,పాండాల శ్రీను,చిట్టేడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.